

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 45 | కర్నూలు | ఆదివారం మార్చి 22 2026 6

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# శ్రీవారి పాదసన్నిధిలో సీఎం చంద్రబాబు కుటుంబం

**అన్నదానం ట్రస్టుకు రూ.44 లక్షల విరాళమిచ్చిన సీఎం కుటుంబం**

**ప్రతీ ఏడాది మనవడు దేవాన్ష్ పుట్టిన రోజున ఒక రోజు అన్నప్రసాదానికి విరాళం**

**సామాన్య భక్తునిలా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచే శ్రీవారి దర్శనం చేసుకున్న సీఎం చంద్రబాబు**

**వెంగమాంబ అన్నదాన కాంప్లెక్సులో భక్తులకు అన్నప్రసాదాన్ని అందించిన సీఎం కుటుంబ సభ్యులు**

**భద్రతను పక్కన పెట్టి భక్తుల వద్దకు నేరుగా వెళ్లిన సీఎం చంద్రబాబు**


**తిరుమలలో సౌకర్యాలపై భక్తులను అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి**

**లడ్డూలో నాణ్యత మెరుగైందని సీఎం చంద్రబాబుకు చెప్పిన భక్తులు**

తిరుమల, మార్చి 21(శ్రీచక్ర): కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. తన మనవడు దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుమల విచ్చేసిన సీఎం కుటుంబం, భక్తిశ్రద్ధలతో శ్రీవారిని కొలుచుకున్నారు. ముఖ్యమంత్రి వెంట ఆయన సతీమణి భువనేశ్వరి, తనయుడు,మంత్రి నారా లోకేష్, మనవడు దేవాన్ష్ ఉన్నారు. దర్శనం అనంతరం టీటీడీ వేద పండితులు సీఎం కుటుంబానికి వేదాశీర్వచనమిచ్చారు. టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా సీఎం కుటుంబం ఒక రోజు అన్నదానానికి అయ్యే ఖర్చు రూ.44 లక్షలను అన్నదాన ట్రస్టుకు విరాళంగా అందజేశారు. దేవాన్ష్ పుట్టినప్పటి నుంచి ప్రతీ ఏడాది విరాళమిచ్చే సంప్రదాయాన్ని చంద్రబాబు కుటుంబం పాటిస్తోంది. దీంట్లో భాగంగా



ఇప్పటివరకు 12 సార్లు విరాళమిచ్చారు. ముఖ్యమంత్రి హోదాలో మహా ద్వారా ప్రవేశం ద్వారా నేరుగా ఆలయంలోకి వెళ్లే వెసులుబాటు ఉన్నప్పటికీ సామాన్య భక్తుని మాదిరిగానే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారానే దర్శనం చేసుకున్నారు. తొలిసారి సీఎం అయినప్పటి నుంచి వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారానే శ్రీవారి దర్శనం చేసుకుంటున్న సీఎం... ఇప్పటికీ అదే ఆనవాయితీని పాటిస్తున్నారు. ఎప్పటిలా సామాన్య భక్తుని మాదిరిగానే శ్రీవారి పట్ల తనకున్న భక్తిని చాటుకున్నారు.అన్న ప్రసాదం అందిస్తూ... భక్తుల సౌకర్యాలపై ఆరా





తీస్తూ...శ్రీవారి దర్శనం అనంతరం ఆలయం నుంచి కాలినడకన తరిగొండ వెంగమాంబ అన్నదాన కాంప్లెక్స్ కు వెళ్లిన సీఎం కుటుంబం, అక్కడ భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా భక్తులతో ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తిరుమల మాడ వీధుల్లో ముఖ్యమంత్రి నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో భక్తులు ఆయన్ను చూసి ఉత్సాహంగా పలకరించారు. సెక్యూరిటీ ప్రోటోకాల్స్ పక్కన పెట్టి మరీ భక్తుల వద్దకు వెళ్లిన సీఎం, వారితో కరచాలనం చేస్తూ ఫోటోలు దిగారు. ఓ భక్తురాలు తన వద్దనున్న కరుంగళి మాలను సీఎంకు బహూకరించారు. దానిని ముఖ్యమంత్రి అప్యాయంగా స్వీకరించారు. లడ్డూ ప్రసాదం నాణ్యతపై భక్తుల అభిప్రాయాలను సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు.లడ్డూ ప్రసాదం చాలా బాగుందని భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. దర్శనం మరింత వేగంగా జరిగేలా చూడాలని భక్తులు కోరగా, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. భక్తుల సౌకర్యార్థం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ వ్యవస్థను ఇప్పటికే ఏర్పాటు చేశామని, త్వరలోనే ఏఐ టెక్నాలజీ ద్వారా శ్రీవారి దర్శనం మరింత సులభతరం,త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు.

# రంజాన్ పండగ వేళ తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక ప్రార్థనలు..



హైదరాబాద్: (శ్రీచక్ర) దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అల్లాహ్‌ను స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ రంజాన్ శోభ కనిపిస్తోంది. పవిత్ర దినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్, విజయవాడ, వరంగల్, విశాఖ సహా గ్రామగ్రామాన ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి.విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో వందలాది ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. అలాగే పాతబస్తీ, యనమలకుదురు ప్రాంతాల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థనల్లో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షుబ్లీ, టీడీపీ నేత నాగుల్ మీరా, బీజేపీ నేత సయ్యద్ బాషా, వైసీపీ నేత దేవినేని అవినాశ్ పాల్గొన్నాం^ు.ఇక, హైదరాబాద్ నగరం సైతం రంజాన్ వేడుకలకు సిద్ధమైంది. ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు సిద్ధమవుతున్నారు ముస్లిం సోదరులు. చరిత్రాత్మక మక్కా మసీదులో రంజాన్ వేడుకలు ఇవాళ(శనివారం) ఉదయం 10గంటలకు ప్రారంభంకానున్నాయి. మక్కా మసీదులో భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు చేయనున్నారు. పాతబస్తీలో రద్దీని దృష్టిలో ఉంచుకుని మక్కా మసీదు పరిసరాల్లో వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు.

# ఆధ్యాత్మిక కేంద్రాలుగా టిటిడి ఆలయాలు

**తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లకుండా కఠిన చర్యలు**

**కాలుష్య రహితంగా తిరుమల క్షేత్రం అభివృద్ధి**


**అధికారులకు సిఎం చంద్రబాబు సూచనలు**

తిరుమల,మార్చి21(శ్రీచక్ర) తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని ఆలయాలను అత్యంత అధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టిటిడి బోర్డు సభ్యులకు సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు అత్యాధునిక సీసీ కెమెరాలు, ఫేస్ రికగ్నిషన్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తిరుమలలో ఇప్పటికే ఈ వ్యవస్థను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. తిరుమలలో భవిష్యత^్తులోనూ కాలుష్యానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాల న్నారు.తిరు మలలో పర్యటించిన సీఎం.. శనివారం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బోర్డు సభ్యులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదన్నారు. ముందస్తుగానే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశించిన సమయం నుంచి శ్రీవారి దర్శనం పూర్తి చేసుకొని తిరుగుప్రయాణం అయ్యే వరకు వారికి అందుతున్న సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. మరిన్ని ఆలయాల నిర్మాణం ద్వారా భక్తి



భావాన్ని పెంపొంది ంచేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం పేర్కొ న్నారు. అన్నదానం, ప్రాణదాన టస్టు సేవలు విజయవంతంగా కొనసాగ^ుతున్నాయని, ప్రాణ దానం ట్రస్టు సేవలను విస్తరించి మెరుగైన వైద్య సేవలు అంది ంచాలని సీఎం సూచించారు. శ్రీవారి సేవలో పాల్గొనే సేవకులకు వారి నైపుణ్యానికి తగ్గట్టుగా శిక్షణ ఇచ్చి, వారి సేవలను తితిదే పరిధిలోని అన్ని ఆలయాల్లో వినియోగించేలా చర్యలు తీసుక^ోవాలని తెలిపారు. తితిదేలో అమలు చేస్తున్న విధానాలు దేశంలోని ఇతర ఆలయాలకు మార్గదర్శకాలుగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ద్వారా క్యూలైన్ మేనేజ్‌మెంట్ విధానాన్ని అమలు చేయాలన్నారు.

# ఇరాన్ అధ్యక్షుడికి ఫోన్.. ఆ దాడులను ఖండించిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, మార్చి 21(శ్రీచక్ర) : ఇరాన్ - ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం 22వ రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇరాన్ తీవ్రంగా నష్టపోతోంది. అయినప్పటికి వెనక్కు మాత్రం తగ్గటం లేదు. మిస్సైల్స్, డ్రోన్లతో ఇజ్రాయెల్‌పై విరుచుకుపడుతోంది. అరబ్ దేశాల్లో ఉన్న అమెరికా ఎయిర్ బేస్‌లపై దాడులు చేస్తోంది. ఈ యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఆ ప్రభావం ప్రపంచ దేశాలపై పడింది. చమురు, గ్యాస్ కొరతతో ఇండియాలో కూడా సంక్షోభం నెలకొంది.భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌కు ఫోన్ చేశారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ఆయనతో చర్చించారు. ఇరాన్‌లోని మౌలిక స్థావరాలపై దాడులను ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. మౌలిక సదుపాయాలపై దాడులు చేయటం వల్ల ప్రాంతీయ స్థిరత్వం దెబ్బ తింటుందని, వరల్డ్ సప్లై చైన్‌కు ఆటంకం ఏర్పడుతుందని చెప్పారు. ఇరాన్‌లో ఉన్న భారతీయుల రక్షణ కోసం ఆ దేశం తీసుకుంటున్న చర్యలను మోదీ ప్రశంసించారు. యుద్ధం మొదలైన తర్వాత ప్రధాని మోదీ ఇరాన్ అధ్యక్షుడికి ఫోన్ చేయటం ఇదే తొలిసారి కావటం గమనార్హం.యుద్ధం కారణంగా అగ్రరాజ్యం అమెరికా అర్థికంగా భారీ నష్టాన్ని చవిచూడాల్సి వస్తోంది. దీనికి తోడు పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు సరఫరాకు ఎదురవుతున్న ఆటంకాలు సంక్షోభం స్థాయికి చేరుకుంటున్నాయి. ఇలాంటి సమయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ది ట్రూత్‌లో ఓ కీలక పోస్ట్ పెట్టారు. అమెరికా తన లక్ష్యాలకు చేరువ అయ్యిందని, మిలటరీ చర్యలకు ముగింపు పలికే ఆలోచనలో ఉన్నామని అన్నారు.

# ఫుడ్ సేఫ్టీలో అత్యాధునిక పరిశోధన శాల

**అక్రిడిటేషన్ వచ్చాక పూర్తిస్థాయి పరీక్షలు**

**వెల్లడించిన ఏపీ మంత్రి సత్యకుమార్**

తిరుమల,మార్చి21(శ్రీచక్ర) : కొద్దికాలం వ్యవధిలోనే తిరుమలలో ఫుడ్ సేఫ్టీ పరిశోధన శాలను ప్రారంభించామని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ పరిశోధనశాలలో అనేక పరీక్షలు చేసే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. పాలు, నెయ్యి, నూనెతో పాటు ముడి సరుకుల నాణ్యతను పరీక్షించవచ్చని చెప్పుకొచ్చారు. తిరుమలలో ప్రతిష్టాత్మకంగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ల్యాబ్‌ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని వ్యాఖ్యానించారు. గతంలో జరిగిన దురదృష్టకరమైన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని 2024లో ఎఫ్ఎస్ఎస్ఏఐతో ఏపీ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుందని తెలిపారు. విశాఖపట్నం, గుంటూరు, తిరుపతిలో స్టేట్ ఫుడ్



ల్యాబ్‌కి అదనంగా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ప్రస్తావించారు.శనివారం తిరుమలలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి సత్యకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రూ.25 కోట్లతో నిర్మించిన ఈ పరిశోధన శాలలో అత్యాధునిక పరికరాలు ఉన్నాయని వెల్లడించారు. ఎన్ఏబీఎల్ అక్రిడిటేషన్ వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో ఈ పరిశోధన శాల పని చేస్తోందని వివరించారు. అప్పటి వరకు అనాలిసిస్ జరుగుతునే ఉంటుందని తెలిపారు.

# జగన్ హయాంలో ఏపీకి ఆర్థికంగా నష్టం: రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం, మార్చి 21(శ్రీచక్ర) : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో ఏపీ ఆర్థికంగా చాలా నష్టపోయిందని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో జరిగిన పొరపాట్లను తమ ప్రభుత్వంలో సరిచేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఈరోజు(శనివారం) అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 4 కోట్లతో ఇంద్రపుష్కరిణి పున:నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. అరసవల్లి ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.అరసవల్లి ఆలయంలో రూ. 4 కోట్లతో మాస్టర్ ప్లాన్‌లో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టామని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. రథసప్తమి వేడుకలు రాష్ట్ర పండుగగా నిర్వహించామని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రసాదం స్కీమ్‌లో అరసవల్లి నిధులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని తెలిపారు. రూ. 4 కోట్లతో పుష్కరిణి అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని వివరిం చారు. శ్రీకాకుళం కార్పొరేషన్ను అన్నివి ధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కార్గిల్ పార్క్ అత్యున్నత ప్రమాణాలతో రూపుది ద్దుకుం దని పేర్కొన్నారు.



# సంపాదకీయం

## తెలుగు రాష్ట్రాల మధ్య ఫిలిం అవార్డ్స్

ఉగాది నాడు... తెలంగాణ చిత్ర పరిశ్రమ అవార్డుల వేడుక 'గద్దర్ అవార్డ్స్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. సీఎం, డిప్యూటీ సీఎం సమక్షంలో జరిగిన ఈ వేడుకకు చిత్ర పరిశ్రమకు చెందిన అతిరథులంతా వచ్చారు. 2025 సంవత్సరం ఉత్తమ చిత్రాలు, నటుల అవార్డులతో పాటు మెగాస్టార్ చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ అవార్డ్ ప్రదానం చేశారు. ఈ అవార్డుల ప్రదానోత్సంలో చిరంజీవి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. సందర్భమో.. అసందర్భమో తెలీదంటూనే ఆయన చేసిన వ్యాఖ్యలు కాస్త కాక రేపాయి. " తెలంగాణలో చిత్ర పరిశ్రమను బాగా గుర్తిస్తున్నారు.. పక్క రాష్ట్రమైనటువంటి మరో తెలుగురాష్ట్రం కళాకారుల పట్ల, సినిమాల పట్ల వారిని ఉత్సాహ పరిచే విధానంలో కొంచం వెనుకంజలో ఉందని భావిస్తున్నాను. సినిమా వాళ్లకి దగ్గరగా ఉండే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారు దీనిని ఇన్స్పిరేషన్ గా తీసుకుని మరింత ప్రోత్సహిస్తే కనుక బాగుంటుంది." అంటున్నారు. దీనిపై వెంటనే రియాక్షన్ వచ్చింది. చిరంజీవి స్థాయి వ్యక్తి.. పక్క రాష్ట్రంలో అవార్డుల ఇస్తున్న వేదికపై మాట్లాడటంతో అంతా దీని గురించి మాట్లాడటం మొదలుపెట్టారు. చిరంజీవి వ్యాఖ్యలే ఏపీకి కొంచం ఇబ్బందికరంగా మారితే.. మరో నటుడు ఆర్.నారాయణమూర్తి "చంద్రబాబు గారూ..తెలుగు చలన చిత్ర పరిశ్రమ ఉనికిని గుర్తించండి.. మీరు కూడా నంది అవార్డులు ఇవ్వండి" అంటూ ఆవేశంగా మాట్లాడారు. ఇద్దరు ముఖ్యమైన నేతలు ఓ రాష్ట్రంలోని అవార్డుల వేదికపై నుంచి మరో రాష్ట్రం గురించి మాట్లాడటం ఆంధ్రప్రదేశ్‌ను ఇరుకున పెట్టినట్లైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు కొంచం ప్రో యాక్టివ్‌గానే ఉండే వ్యక్తి. ఆయనకు సినిమా వాళ్లతో ఉన్న సన్నిహిత సంబంధాలు కూడా అందరికీ తెలిసిందే. ఇప్పుడు చిరంజీవి బహిరంగంగా ఇలాంటి కామెంట్ చేయడంతో ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రిత్వశాఖ స్పందిస్తుందా లేదా అన్నది చూడాలి. చంద్రబాబు నేరుగా రియాక్ట్ కాకపోయినా ఆ శాఖ నుంచి స్పందన వస్తుందేమో అని సినిమా ఇండస్ట్రీ చూస్తోంది. తెలుగు సినిమా రంగంలో స్టార్ హీరోగా ఉన్న పవన్ కల్యాణ్ ఏపీలో ఉపముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇప్పుడు వ్యాఖ్యలు చేసిన మెగాస్టార్‌కు ఆయన సోదరుడే. అప్పట్లో ఇండస్ట్రీ విషయంలో ఉన్న గ్యాప్‌ను సరిచేయడానికి పవన్ కల్యాణ్ కూడా ప్రయత్నాలు చేశారు. చిరంజీవి వ్యాఖ్యలపై ఎవరూ అధికారికంగా రెస్పాండ్ అవ్వకపోయినా .. తెలుగుదేశంకు అనుకూలంగా ఉండే సోషల్ మీడియా అకౌంట్లలో చిరంజీవి వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం అవుతోంది. వాళ్లు లేవనెత్తుతున్న పాయింట్లు ఏంటంటే.. ఆంధ్రప్రదేశ్‌కు చెందినటువంటి చిరంజీవి పక్క రాష్ట్రం అంటూ కామెంట్లు చేయడం ఏంటి.. ఆయన ఆంధ్రా వ్యక్తి కాదా అన్న ప్రశ్న వస్తోంది. ఒక రాష్ట్రానికి చెందిన అవార్డుల కార్యక్రమంలో వేరే రాష్ట్రాన్ని బహిరంగంగా అదే వేదికపై పాయింట్ అవుట్ చేయడం సభా మర్యాదేనా..?చిరంజీవి కేవలం నటుడే కాదు. ఆయనకు ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు కూడా ఉన్నాయి. ఏపీ ఇండస్ట్రీ అభివృద్ధికి చిరంజీవి ఏమైనా కృషి చేశారా.. లేదా తన ఫౌండేషన్ ద్వారా ఏమైనా కార్యక్రమాలు చేశారా అని ప్రశ్నిస్తున్నారు. వైజాగ్‌లో స్టూడియో ఏర్పాటు చేయడం తన డ్రీమ్ అని చిరంజీవి ప్రకటించారు. మరి దానికోసం ఏమైనా ప్రయత్నాలు చేస్తున్నారా..? ఆయనకు ఏపీ ప్రభుత్వం ఏమైనా సహకరించడం లేదా..?తెలుగు సినిమా ఇండస్ట్రీ అంటే అది హైదరాబాద్ కే సంబంధించినదిగా ఇండస్ట్రీ పెద్దలు వ్యవహరిస్తున్నారు. వాళ్లు ఆంధ్రాలో కనీసం సినిమా కార్యక్రమమైనా చేస్తున్నారా అని నిలదీశారు. కిందటి ప్రభుత్వం లాగా ఏపీలో సినిమా టికెట్ల రేట్లు పెంపు విషయంలో ఎలాంటి అభ్యంతరాలు పెట్టలేదు. ఇండస్ట్రీ నుంచి అడిగిన వెంటనే అన్ని సినిమాలకు రేట్లు పెంచతూ జీవోలు వచ్చాయి. తెలంగాణలో కొన్ని సినిమాలకు టికెట్లు రేట్లు పెంచకుండా ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా సరే తెలంగాణతో సమానంగా ఇండస్ట్రీకి మేలు చేయడంలో ఏపీ వెనుకబడిందని చిరంజీవి వ్యాఖ్యానించడాన్ని వాళ్లు తప్పు పడుతున్నారు. సినిమా ఇండస్ట్రీ వాళ్లపై ఆగ్రహానికి మరో కారణం.. ఏపీలో టీడీపీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావొస్తున్నా ఇండస్ట్రీ నుంచి అధికారికంగా ఎవరూ ఇంతవరకూ సీఎం ను కలవలేదు. సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఓసారి మీటింగ్‌కు ప్రయత్నించారు. అప్పట్లో కొంతమంది పవన్‌కల్యాణ్‌ను కలిశారు. ఆ తర్వాత సీఎంతో మీటింగ్‌కు కిందటేడాది జూన్‌లో ప్రయత్నాలు జరిగాయి. అయితే హైదరాబాద్‌లో వీరిని కలిసేవిధంగా ఓ ఆదివారం చంద్రబాబు టైమ్ ఇచ్చారు. కానీ కొంతమంది షూటింగ్‌లు ఉన్నాయని రాలేకపోవడంతో ఆ మీటింగ్ జరగలేదు. ఈ విషయాన్ని తెలంగాణ ఈఆఅ ఛైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు స్వయంగా చెప్పారు. ఇప్పుడు టీడీపీ అనుకూల సోషల్ మీడియా ఆ వీడియోలను వైరల్ చేస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2016 లో మూడేళ్లకు నంది అవార్డులు ప్రకటించారు. అయితే ఈ అవార్డుల ఎంపికపై విమర్శలు చెలరేగాయి. అవార్డుల ఎంపిక సక్రమంగా లేదంటూ అప్పటి వైఎస్సార్సీపీ నేత, నటుడు పోసాని కృష్ణమురళి వంటి వారు బహిరంగంగా వ్యాఖ్యలు చేశారు. అవార్డుల ప్రకటన అయితే జరిగింది కానీ.. వాటిని నేరుగా నటులకు అందజేయలేదు. ఉమ్మడి రాష్ట్రంలో సాధారణంగా ప్రతీ ఏడాది ఉగాది నాడు నంది అవార్డులను ప్రదానం జరుగుతుంది. ఒకవేళ ఓ సంవత్సరం ఇవ్వకపోయినా రెండు– ఏపీ విభజన తర్వాత ఒక్కసారి కూడా నంది అవార్డుల ప్రదానోత్సవం జరగలేదు.

# వెంకటరమణ కుటుంబానికి మంత్రి సుభాష్ రూ. 50 వేలు ఆర్థిక సహాయం

**టిడిపి పార్టీకి అంకితభావంతో పనిచేసిన నాయకుడిని కోల్పోయాం**
**సంతాప సభలో ఘన నివాళులు అర్పించిన వాసంశెట్టి సత్యం**
**వెంకటరమణ స్మరణ సభలో వాసంశెట్టి సత్యం భావోద్వేగం.**
**కుటుంబానికి అండగా ఉంటామని భరోసా**





రామచంద్రపురం, మార్చి 21( శ్రీచక్ర)నిబద్ధత, నిస్వార్ధ సేవలకు మారుపేరుగా స్వర్గీయ టేకుమూడి వెంకటరమణ తెలుగుదేశం పార్టీకి అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన కుటుంబానికి టిడిపి పార్టీ, మంత్రి సుభాష్ ఎల్లప్పుడు అండగా ఉంటారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. ఇటీవల కాలం చేసిన వేగాయమ్మపేట గ్రామ టిడిపి అధ్యక్షుడు టేకుమూడి వెంకటరమణ సంతాప సభలో వాసంశెట్టి సత్యం, ఏఎంసీ ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ లు పాల్గొన్నారు. కీర్తిశేషులు టేకుమూడి వెంకటరమణ అకాల మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. స్వర్గీయ టేకుమూడి వెంకటరమణ తెలుగుదేశం పార్టీ కుటుంబంలో నిబద్ధతతో పనిచేసిన ఒక నిజమైన కుటుంబ సభ్యుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎంతో ధైర్యంగా, ఉత్సాహంగా పార్టీ కోసం నిలబడి సేవలు అందించిన వ్యక్తి వెంకటరమణ అని కొనియాడారు. పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, సేవాభావం అందరికీ ఆదర్శమని తెలిపారు. వెంకటరమణ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ, మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని భరోసా కల్పించారు. అంతేకాకుండా ఆ కుటుంబానికి ఆర్థిక భరోసాగా మంత్రి సుభాష్ ఇచ్చిన రూ.50,000 చెక్కును వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా వెంకటరమణ భార్య పిల్లలకు అందజేశారు. పిల్లల చదువులు, కుటుంబ ఆరోగ్యం కోసం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అన్నివేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఏఎంసీ ఛైర్మన్ అక్కల రిశ్వంతరాయ్ మాట్లాడుతూ వేగాయమ్మపేట గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీకి బలమైన కార్యకర్తగా పనిచేసిన టేకుమూడి వెంకటరమణ మన మధ్య లేరనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. గత ప్రభుత్వనీలో ఎన్నో వేధింపులు, కేసులు ఎదుర్కొని కూడా పార్టీ కోసం నిలబడ్డ గొప్ప వ్యక్తి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, పి భద్రరావు, జానకి రామయ్య, గ్రామ పెద్దలు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# మీసేవ ,సిఎస్సి డిజిటల్ సేవలను ప్రారంభించిన మంత్రి సుభాష్





రామచంద్రపురం, మార్చి 21(శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో డిజిటల్ సేవలు మీసేవ కేంద్రాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం ప్రారంభించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మహిళా సాధికారికత లక్ష్యంగా ఈ డిజిటల్ సేవలను(డిజి -లక్ష్మి) పేరుతో ప్రారంభించడం జరిగిందని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సిటిజన్ సర్వీస్ సెంటర్లు గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సేవలను సులభంగా అందించే ముఖ్య కేంద్రాలుగా పనిచేస్తాయని తెలిపారు. ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు, ఇన్సూరెన్స్ సంస్థలు, విద్యాసంస్థల సేవలను ప్రజలకు చేరవేసే ఐటి ఆధారిత సేవా కేంద్రాలుగా ఇవి ఉపయోగ పడతాయని చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు డిజిటల్, ఆర్థిక సేవలను అందించి, స్వయం ఉపాధి అవకాశాలను పెంచడంలో సిఎస్ సిలు కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి సుభాష్ పేర్కొన్నారు.ఈ సెంటర్ ద్వారా ప్రధానమంత్రి వెల్ఫేర్ పథకాలు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, జనన, మరణ ధృవపత్రాలు, కులం, ఆదాయం సర్టిఫికెట్లు, ఆధార్, రేషన్ కార్డు సేవలు, డ్రైవింగ్ లైసెన్స్, రైల్వే టికెట్లు, విమాన టికెట్లు, ఆరోగ్య సేవలు వంటి 256 రకాల సేవలను ఒకే చోట ప్రజలు పొందవచ్చని తెలిపారు.అలాగే ఆసక్తి ఉన్న మహిళలకు డిజిటల్ సేవలపై శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి పొందే అవకాశాలు కల్పించడంతో పాటు, మహిళా సాధికారికతకు మెప్మా ద్వారా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి సుభాష్ తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పనిచేసేలా పాత బస్టాండ్ వద్ద మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో ఈ షాపు ఏర్పాటు చేసినట్టు నిర్వాహకురాలు అనూష తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, మీసేవ నిర్వహకురాలు రామిశెట్టి అనూష, గడి గోవిందు, కట్ట నాగేశ్వరరావు, చింతాకుల వీర ప్రకాష్, రెడ్డి సురేష్, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# భూ.అక్రమాలపై. తాసిల్దార్ వి ఆర్.ఓ సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్




మార్కాపురం మార్చి 21 (శ్రీ చక్ర)మార్కాపురం పెద్దారవీడు మండలంలో భూముల వ్యవహారాలకు సంబంధించిన అక్రమాలపై అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పెద్దారవీడు ఎమ్మార్వో బి. దిలీప్ కుమార్, దేవరాజుగట్టు గ్రామ వీఆర్వో ఎన్. విజయ్ భాస్కర్ రెడ్డిలను సస్పెండ్ చేసినట్లు మార్కాపురం ఇన్‌చార్జి కలెక్టర్ పి. రాజాబాబు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.వివరాల ప్రకారం, ఎమ్మార్వో దిలీప్ కుమార్ మెడికల్ లీవ్‌లో ఉన్న సమయంలోనే 30కి పైగా భూముల మ్యూటేషన్లు ఆన్లైన్‌లో నమోదు చేసినట్లు గుర్తించారు. వీటిలో కొన్ని మ్యూటేషన్లు సరైన ఆధారాలు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించబడినట్లు అధికారుల పరిశీలనలో తేలింది.అలాగే, ఈ మ్యూటేషన్లలోగణనీయమైన సంఖ్య దేవరాజుగట్టు గ్రామానికి చెందినవిగా ఉండటం గమనార్హంగా మారింది. ఈ వ్యవహారంలో వీఆర్వో విజయ్ భాస్కర్ రెడ్డి పాత్ర కూడా ఉన్నట్లు భావించి, ఇద్దరిపై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నారు.భూముల వ్యవహారాల్లో పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉందని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవని ఇన్‌చార్జి కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు.

# చిత్తూరు జిల్లా అంతటా "పల్లెనిద్ర" కార్యక్రమం చేపట్టిన జిల్లా పోలీసులు.

**సమాజంలో ఉన్న అన్ని అంశాలపై పల్లె పల్లెకి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు.**

చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు, జిల్లా అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ నేతృత్వంలో జిల్లా అంతటా పోలీసులు గ్రామాల నందు "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.గ్రామీణ ప్రాంత ప్రజల భద్రత, అవగాహన, పోలీసు?ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని పోలీసులు తెలిపారు.పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా పోలీసులు ప్రజలకు "ధైర్య?స్పర్శ" కార్యక్రమం గురించి వివరిస్తూ పోలీసులే కాకుండా మీ ప్రాంతంలో అలాంటి ప్రదేశాలు ఉన్నట్టు గుర్తించిన పోలీసులకు తెలియజేయవచ్చునని తెలిపారు. మహిళలు మరియు చిన్నపిల్లలపై జరుగుతున్న నేరాల నివారణ, బాధితులు ఎదుర్కొనే పరిస్థితులు, ఫిర్యాదు చేసే విధానం, అలాగే తక్షణ సహాయం పొందే మార్గాలపై వివరించారు. సైబర్ క్రైమ్స్ విషయంలో సోషల్ మీడియా, ఆన్‌లైన్ లావాదేవీలలో జాగ్రత్తలు, మోసాలకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, కుటుంబ పరమైన నష్టాలను వివరిస్తూ యువత మత్తుకు దూరంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై స్పష్టతనిస్తూ, చట్టబద్ధమైన వయస్సు అనంతరమే వివాహం జరగాలని ప్రజలకు తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు.అదేవిధంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణ, ఆధారాల సేకరణలో కలిగే ప్రయోజనాలను వివరించారు. పోలీసు?ప్రజల మధ్య నమ్మకం, సహకారం పెంపొందించుకోవడం ద్వారా మాత్రమే నేరరహిత సమాజం సాధ్యమవుతుందని తెలియపరిచారు.ప్రజల భాగస్వామ్యం, పోలీసుల నిరంతర కృషి ద్వారా గ్రామాలను మరింత సురక్షితంగా, శాంతియుతంగా మార్చడమే "పల్లెనిద్ర" కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని పోలీసులు స్పష్టం చేశారు.

## మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్‌గా ఎం. విజయ సునీత



మార్కాపురం మార్చి 21 ( శ్రీ చక్ర)మార్కాపురం ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లాకు నూతన కలెక్టర్‌గా ఎం. విజయ సునీత (ఐ.ఏ.ఎస్) నియమితులయ్యారు. ఆమె బాధ్యతలు స్వీకరించడంతో జిల్లా పరిపాలనకుకొత్తదిశలభిం చనుంది.ఎం. విజయ సునీత 2014 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. పరిపాలనా వ్యవస్థలో అనుభవం కలిగిన అధికారిగా గుర్తింపు పొందారు.ఇంతకు ముందు ఆమె అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసి, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేశారు. గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో చురుకైన పాత్ర పోషించారు.కొత్తగా ఏర్పాటు చేసిన మార్కాపురం జిల్లాలో పరిపాలన బలోపేతం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ఆమె దృష్టి సారించనున్నారు.ఆమె నియామకంపై స్థానిక ప్రజలు, అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రంజాన్ పర్వదినాన ముస్లిం సోదరులతో కలిసి సామూహిక ప్రార్థనలో పాల్గొన్న శాసనసభ్యులు:శ్రీ.కందులనారాయణ రెడ్డి



మార్కాపురం మార్చి 21 ( శ్రీ చక్ర) మార్కాపురం పట్టణంలోని పెద్ద నాగులవరం రోడ్లో ఉన్న ఈద్గా వద్ద శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ తాను చిన్నప్పుడు నుంచి ముస్లిం సోదరుల మధ్య పెరిగానని అల్లాహ్ దయవల్ల మార్కాపురం జిల్లా వచ్చిందని జిల్లాతో పట్టణంలోని అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందుతారని త్వరలోనే అల్లాహ్ దయతో వెలుగొండ ప్రాజెక్టు కూడా పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని అన్నారు. ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా త్వరలో తయారు చేస్తామని తద్వారా ఈ ప్రాంతంలో పండ్ల పరిశ్రమ భారీగా వృద్ధి చెందుతుందని, ఫ్యాక్టరీలు వస్తాయని అన్ని రకాల పండ్లు ఈ ప్రాంతం లో విక్రయించేది అధిక సంఖ్యలో ముస్లింలేనని హార్టికల్చర్ హబ్ తో ముస్లిం మైనారిటీలు అభివృద్ధి చెందుతారని అన్నారు. అదేవిధంగా నిన్న వర్షంతో ఈ ఈద్గా ప్రాంతం కొంతమేర బురదమైనదని త్వరలోనే దీనికి శాశ్వత పరిష్కారం కోసం సంవత్సరానికి రెండు లక్షల రూపాయలతో మూడు సంవత్సరాల్లో ఆరు లక్షల రూపాయలు తన సొంత నిధులు వెచ్చించి ఈద్గా ప్రాంతంలో గ్రానైట్ బండలు పరచి శాశ్వత పరిష్కారం చూపిస్తానని ముస్లిం సోదరుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఈ సందర్భంగా మరొకసారి ముస్లిం సోదరులందరికీ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘంట గ్రాండ్ ఇన్. ప్రారంభోత్సవం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జంకె



మార్కాపురం మార్చి పంతం 21 ( శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా పెద్దదోర్నాల పట్టణంలో ఘంట గురవారెడ్డచే నూతనంగా నిర్మించిన ఘంట గ్రాండ్ ఇన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఏపీఐఐసీ మాజీ ఛైర్మన్ నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్ సీపీ పరిశీలకులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి మరియు యర్రగొండపాలెం ఎమ్మెల్యే శ్రీ తాటిపర్తి చంద్ర శేఖర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ కేపీ కొండారెడ్డి పాల్గొన్నారు

## చైతన్య ఫార్మసీ కాలేజీలో క్యాంపస్ సెలక్షన్స్. సెలెక్ట్ అయిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించిన వెన్నా.

మార్కాపురం మార్చి 21 ( శ్రీ చక్ర)మార్కాపురం..స్థానిక చైతన్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో దివిస్ లేబరేటరీ వారు క్యాంపస్ డ్రైవ్ ను నిర్వహించారు.ఈ క్యాంపస్ సెలక్షన్ ను ఆ సంస్థ హెచ్.ఆర్ ప్రతాప్ పాల్గొని బీఫార్మసీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు నిర్వహించారు. ఈ క్యాంపస్ లో మంచి ప్యాకేజీ తో 20 మంది విద్యార్థులు సెలెక్ట్ కాబడ్డారని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రలేఖ తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన విద్యార్థులను విహెచ్ఆర్ విద్యా సంస్థల ఛైర్మన్ వెన్న హనుమాన్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్ బాబు,బి ఫార్మసీ ఇన్చార్జి రజిని,అధ్యాపకులు రాణి,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు..



# ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షునిగా ఇల్లూరు లక్ష్మయ్య

కర్నూలు, మార్చి 21 (శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా కర్నూల్ నగరానికి చెందిన ఇల్లూరు లక్ష్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాసభ 2026- 2028 సంవత్సరానికి గాను పదవిని రాయలసీమ జోన్ కు కేటాయించారు. ఇందులో భాగంగా కర్నూల్ నగరంలో ఉన్న ఆర్యవైశ్య మహాసభ రీజినల్ కార్యాలయమైన వాసవి ఆర్యవైశ్య హాస్టల్ నందు ఎన్నికల ప్రక్రియను నిన్న ఉదయం ప్రారంభించారు. ఈ ఎన్నికలకు అధికారిగా ఆర్యవైశ్య మహాసభ గౌరవాధ్యక్షులు పెనుగొండ సుబ్బరాయుడు వ్యవహరించారు. నామినేషన్ల కార్యక్రమంలో కర్నూలు నుండి ఇల్లూరు లక్ష్మయ్య, అనంతపురం జిల్లా నుండి ముడియం రమణ మాత్రమే నామినేషన్లు దాఖలు చేశారు. అయితే ముడియం రమణ నామినేషన్ బలపరిచిన వ్యక్తికి మహాసభలో సభ్యత్వం లేకపోవడం వల్ల టెక్నికల్ గా అతని నామినేషన్ను తిరస్కరణకు గురైనట్టు శనివారం స్క్రూటీని అనంతరం ఎన్నికల అధికారి పెనుగొండ సుబ్బరాయుడు తెలిపారు. దీంతో మిగిలిన ఏకైక అభ్యర్థి ఇల్లూరు లక్ష్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్టుగా ఆయన ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఇల్లూరు లక్ష్మయ్యకు డిక్లరేషన్ ఫామ్ ను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఇల్లూరు లక్ష్మయ్య మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో





తనపై ఉంచిన బాధ్యతను శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తానని అన్నారు. ఆర్యవైశ్యుల పెద్దాయనగా గుర్తింపు పొందిన కొణిజేటి రోశయ్య అలంకరించినటువంటి స్థానానికి తాను ఎన్నిక కావడం మర్చిపోలేని అనుభూతి అన్నారు. పెద్దలు మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ఆశీస్సులతో రాష్ట్రంలో ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని లక్ష్మయ్య తెలిపారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత మహాసభలో కొన్ని లోటుపాట్లు ఉన్నాయని వాటిని సరిదిద్ది, విజయవాడలో కార్యాలయం ఏర్పాటుకు నడుం బిగిస్తామని తెలిపారు. అలాగే పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ సహకారంతో రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలలో ఆర్యవైశ్యుల యువతకు అవకాశాలు లభించేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా ఎన్నిక కావడానికి సహకరించిన అందరికీ ఇల్లూరు లక్ష్మయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాశి అన్నపూర్ణ సత్ర సముదాయాల అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, ముడియం రమణ, పోతుల సురేష్, మాజీ ఎమ్మెల్సీ పోతుల సునీత, ఇల్లూరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర, సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాటసాని దంపతులు



కల్లూరు, మార్చి 21 (శ్రీచక్ర): రంజాన్ పండుగ పురస్కరించుకొని కల్లూరు అర్బన్ 33 వ వార్డు నందు వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు ఎస్.ఎం భాష ఆహ్వానం మేరకు వారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఆయన సతీమణి శ్కాటసాని ఉమామహేశ్వరమ్మ స్వగృహానికి వచ్చారు. కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ మత సామరస్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అన్ని వర్గాల ప్రజలతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.రంజాన్ పండుగ ఆత్మీయత, సహనం, సేవా భావాలకు ప్రతికగా నిలుస్తుందని పేర్కొంటూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామ భూపాల్ రెడ్డి ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ ముస్లిం సోదరుల ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు 33 వ వార్డు మాజీ కార్పొరేటర్ నరసింహులు,32వ వార్డు సాన శ్రీనివాసులు, 28వ వార్డు కార్పొరేటర్ నారాయణరెడ్డి, రంగప్ప, వీరేంద్ర కుమార్, వెంకటేశ్వర్లు, లోక రాజు, శంకరయ్య, భాస్కర్ , తిరుమలేష్ గౌడ్ వార్డులోని నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 23వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమంఅర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



కర్నూలు , మార్చి 21 (శ్రీచక్ర): ఈ నెల 23 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరిశనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలరెవెన్యూకార్యాలయాలు,రెవెన్యూడివిజనల్కార్యాలయాలు, మునిసి పల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.×అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100కు ఫోన్ చేయవచ్చుఅర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకో వడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు http://meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సహకారం తో..., మల్లిల.మస్తానమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన... మారంరెడ్డి. శ్రీధర్ రెడ్డి...,






కోట :మార్చి 21 (శ్రీచక్ర): కోట మండలం తిమ్మనాయుడుపాలెం గ్రామానికి చెందిన మల్లిలా మస్తానమ్మ బుధవారం మరణించారు.ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ పాశం.సునీల్ కుమార్ సహకారంతో తిమ్మనాయుడుపాలెం గ్రామం నందు స్వర్గస్తులైన మల్లిల. మస్తానమ్మ కు కోట మండలం రైతు అధ్యక్షులు మారంరెడ్డి.శ్రీధర్ రెడ్డి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరమర్శించారు.ఈ సందర్భంగా మస్తానమ్మ కుటుంబానికి 4000 వేల రూపాయలును కోట మండల రైతు అధ్యక్షులు మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. అనంతరం మారంరెడ్డి.శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తిమ్మనాయుడుపాలెం గ్రామంలో నందు ఎవరికి ఏ సమస్య ఉన్న ఎవరు ఇబ్బంది పడకుండా నేను అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మనాయుడుపాలెం బూత్ కన్వీనర్ మర్రి.నాగభూషణం,తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాచరణముద్వారా పాపము నశిస్తుంది

**మన్నెగుంటలో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు :తితిదే డాక్టర్ మల్లు వేంకట రెడ్డి**





కృష్ణగిరి, మార్చి 21 (శ్రీచక్ర): మానవజాతి మనుగడకు ధర్మాచరణమే ఆధారమని, ధర్మాన్ని ఆచరిస్తే సమస్త పాపముల నుండి విముక్తుడవుతాడని, ఇహమునందు, పరమునందు సుఖ సంతోషాలతో వర్ధిల్లుతాడని, అటువంటి ధర్మాచరణ ప్రతి మానవుడి కర్తవ్యం కావాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి పిలుపునిచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో క్రిష్ణగిరి మండలం, మన్నెగుంట గ్రామంలోని శ్రీ సుంకుల పరమేశ్వరి దేవస్థానం నందు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో ఘనంగా ముగిశాయి. ముగింపు సందర్భంగా నిర్వహించిన ధార్మిక సభా కార్యక్రమంలో వారు ప్రవచించారు. స్వాత్మానందస్వామి మరియు తెలుగు పండితులు డాక్టర్ ఎం.మధుసూదనాచార్యులు చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలి నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను పరవశింపచేశాయి. తిరుమల తిరుపతి దేవస్థానములనుండి ఏర్పాటు చేసిన ఈ ధార్మిక కార్యక్రమాలు గ్రామ ప్రజలలో ఎంతో భక్తి భావనను కలిగించాయని భారతీయ జనతా పార్టీ క్రిష్ణగిరి మండల అధ్యక్షులు సి. రామలింగం కొనియాడారు. ఈ కార్యక్రమంలో ధర్మప్రచారకులు బోయ వేంకటేశ్వర్లు, చిందుకూరి నడిపి వెంకటేశ్వర్లు, సి. రాముడు, కూరాకుల రాముడు, చిన్న హనుమంతు, పూల వెంకటేశ్వర్లు, పెద్దకురువ బజారి, కె. వెంకటేశ్వర్లు, పూజారి చిందుకూరి వెంకట రాముడు, బోయ చంద్రన్న, లక్ష్మీదేవి, వి.రాముడు, కె. సుంకన్న,కె. లచ్చప్ప, కె. నాగరాజు, మరియు భజన మండలి సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు





మంత్రాలయం, మార్చి 21,(శ్రీచక్ర) : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లో రంజాన్ వేడుకలు ముస్లిం మత పెద్దలు, జామియ మసీదు యూత్ కమిటీ సభ్యుల అధ్వర్యంలో ఈదుల్ ఫిత్ర్ వేడుకలు శనివారం ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక జామియ మసీదు నుండి ఈద్గ వరకు ర్యాలీ గా వెళ్లి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ మాసం గురించి పేష్ ఇమాం ఖాజాబందేనవాజ్ వివరించారు. రంజాన్ అంటే శాంతి సహనం అని తెలిపారు. అందరూ అల్లా చూపించిన మార్గం లో నడవాలని సూచించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు గాజుల బాష, సాబ్ జాన్, ఖాజాహుశేన్ తాత, పింగాణి ఖాజా, బేల్దారు మాబాష, జామియ మసీదు కమిటీ సభ్యులు సాబువలి, అక్బర్ వలి, అండే బాష మహమ్మద్ రఫీ, నూర్, రసుల్, ఖాజ రఫి, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.మండల పరిధిలోని రాంపురం, మాలపల్లి, మాధవరం, తుంగభద్ర, సుంకేశ్వరి, సింగరాజన్నహల్లి, రచ్చుమరి, చిలకలడోణ, బసాపురం, తదితర గ్రామాల్లో రంజాన్ పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంత్రాలయం ఎస్సై మల్లికార్జున, మాధవరం ఎస్సై విజయ కుమార్ తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం అంటూ అభివృద్ధి వైపు ముందుకు కొనసాగుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం





వరదయ్యపాలెం మార్చ్ 21(శ్రీ చక్ర)అట్టహాసంగా వినోబా నగర్ బీటీ రోడ్డు ప్రారంభోత్సవంహెల్త్ క్లినిక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే,ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు.శనివారం నాగలాపురం మండలం వినోబా నగర్ కు ఎమ్మెల్యే చేరుకొని నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డు ను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు.అనంతరం అదే గ్రామంలో నిర్మాణం పూర్తి చేసిన హెల్త్ క్లినిక్ ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభించారు.తమ గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన బీటీ రోడ్డు నిర్మాణానికి అన్నీ విధాలుగా సహకరించిన ఎమ్మెల్యే ఆదిమూలం కు ప్రజలు మంగళ హారతి పట్టి గజ మాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వినోబా నగర్ బీటీ రోడ్డు కోసం గత ప్రభుత్వం లో పెద్ద పోరాటమే చేశానన్నారు.అప్పట్లో ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయించిన రోడ్డు నిర్మాణం చేపట్టలేక పోయానని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతిపాదన పంపగా వెంటనే నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు.అలాగే హెల్త్ క్లినిక్ నిర్మాణం వల్ల ఈ ప్రాంత ప్రజలకు స్థానికంగా వైద్య సేవలు అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.వైద్యం కోసం హెల్త్ క్లినిక్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారి, సిబ్బందిని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రకాశం కాలనీలో ఉచిత కంటి వైద్య శిబిరం



కోట : మార్చి 21 (శ్రీ చక్ర):కోట మండలం విద్యానగర్ గ్రామంలోని ప్రకాశం కాలనీలో గూడలి పంచాయతీ వార్డు మెంబర్ వైఎస్ఆర్ సీపీ కార్యకర్త ఎగుముదురి.మణి నివాస గృహం వద్ద చెందోడు గ్రామానికి చెందిన ఎంవీ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.స్వర్గీయ ముప్పవరపు.వెంకటేశ్వరరావు శ్రీమతి ఆదిలక్ష్మి గార్ల జ్ఞాపకార్థం వారి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజల్వన చేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ శిబిరంలో ప్రకాశం కాలనీకి చెందిన గిరిజనులు వివిధ కాలనీవాసులు పాల్గొని కోట పట్టణానికి చెందిన రమేష్ ఐ కేర్ కంటి వైద్య నిపుణులు వి.రమేష్ బాబు ఆధ్వర్యంలో కంప్యూటర్ పరీక్షలు చేయించుకుని దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించారు.దృష్టిలోపం ఉన్నవారికి అతి తక్కువ ధరలో కంటి అద్దాలు, కంటిలో పొరలు,శుక్లాలు ఉన్నవారికి నెల్లూరు వాసన్ ఐ కేర్ నందు ఉచితంగా కంటి ఆపరేషన్ లు నిర్వహిస్తారని ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో కొంతమంది గ్రామ ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో పదిమంది కంటి ఆపరేషన్లకు గుర్తించారు. ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవసరమైన వారికి కంటి చుక్కల మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్ప వరపు.లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి, వైఎస్ఆర్సిపి నాయకులు ఎగుముదురి మనీ,వంజివాక. రమేష్ బాబు,టెక్నీషియన్స్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిరదవోలు మస్తాన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న షేక్. జలీల్ అహ్మద్



కోట : మార్చి 25 (శ్రీ చక్ర)కోట మండలం కోటలోని ఎన్టిఆర్ నగర్ లో శుక్రవారం స్వర్గస్తులైన బిరదవోలు మస్తాన్ రెడ్డి కుటుంబాన్ని టీడీపీ నేత షేక్ జలీల్ అహ్మద్ శనివారం పరామర్శించారు.బిరదవోలు మస్తాన్ రెడ్డి భౌతికకాయానికి జలీల్ అహ్మద్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం వారికుటుంబ సభ్యులకు అధైర్య పడవద్దని మనోధైర్యాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ బిరదవోలు మస్తాన్ రెడ్డి అందరికీ సుపరిచితుడని,అందరితో స్నేహ భాగంగా మెలుగుతూ మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారని అన్నారు.అలాంటి మంచి మనిషి లోకాన్ని విడిచి వెళ్లడం బాధాకరమని అన్నారు.జలీల్ అహ్మద్ వెంట కోట మండల ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి కోటేశ్వరరావు,షేక్ నౌషాద్,పలువురు ఉన్నారు.

## మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

**ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించిన మత పెద్దలు.**

తుగ్గలి,తుగ్గలి మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను శనివారం రోజు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని గల తుగ్గలి,జొన్నగిరి, చెన్నంపల్లి,రాంపురం కొట్టాల, హుసేనాపురం తదితర గ్రామాలలో ముస్లిం సోదరులు మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించి రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.రంజాన్ పర్వదినాన ముస్లిం మత పెద్దలు ఖురాన్ యొక్క ప్రాముఖ్యతను, రంజాన్ పండుగ చూపించిన మార్గాన్ని ఎంపిక చేసుకొని భక్తి భావంతో ప్రార్థించాలని ఆయన తెలియజేశారు.రంజాన్ పవిత్ర మాసంలో కఠిన ఉపవాసం చేస్తూ అల్లాహ్ చూపించిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని మత గురువులు తెలియజేశారు

# ఆస్తుల లొల్లికి ఫుల్ స్టాప్... కామానా....

విజయవాడ, మార్చి 21, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో ఆస్తుల చిచ్చు మరోసారి బహిర్గతమైంది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన సోదరి షర్మిల, తల్లి విజయమ్మలపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ లో వేసిన పిటిషన్‌కు కౌంటర్‌గా విజయమ్మ శుక్రవారం ఒక కీలక అఫిడవిట్‌ను దాఖలు చేశారు. “ వైఎస్సార్ బ్రతికున్నంత వరకు ఆస్తుల పంపకం జరగలేదు.. ఉన్నవన్నీ ఉమ్మడి కుటుంబ ఆస్తులే అని ఆమె ఈ అఫిడవిట్ ద్వారా స్పష్టం చేశారు. విజయమ్మ తన అఫిడవిట్‌లో జగన్ వాదనలను పూర్తిగా తప్పుబట్టారు. 2009లో వైఎస్సార్ మరణించే వరకు ఉన్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే . ఆస్తుల పంపకం ఎప్పుడూ అధికారికంగా జరగలేదన్నారు. తన మనవలు, మనవరాళ్లు నలుగురికి ఆస్తులను సమానంగా పంచాలన్నదే వైఎస్సార్ ఉద్దేశ్యం, ఆజ్ఞ అని ఆమె అఫిడవిట్‌లో పేర్కొన్నారు. సరస్వతి సిమెంట్స్ షేర్లతో పాటు, ఎంఓయూ లో లేని బెంగళూరులోని యలహంక ఇల్లు కూడా షర్మిలదేనని, అది వైఎస్సార్ ఆజ్ఞ అని తెలిపారు. జగన్ తన మేనల్లుడు, మేనకోడలికి అంటే షర్మిల పిల్లలకు అన్యాయం చేశాడని, ఇప్పటికైనా వారికి న్యాయం చేస్తాడని తల్లిగా ఆశిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ అఫిడవిట్‌ను వైఎస్ విజయమ్మ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ లో సమర్పించారు. సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ షేర్ల బదిలీకి సంబంధించి జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఆమె ఈ వివరణ ఇచ్చారు. ఈ పత్రాన్ని నోటరీ చేయించి, అధికారికంగా ట్రిబ్యునల్‌కు అందజేశారు.షర్మిల ఆస్తుల కోసం పాకులాడుతోందంటూ జరుగుతున్న ప్రచారాన్ని విజయమ్మ తీవ్రంగా ఖండించారు. షర్మిల వద్ద ఉన్న ఆస్తులు జగన్ ఇచ్చినవి కావు, అవి ఆమెకు రావాల్సిన వాటా మాత్రమే అని స్పష్టం చేశారు. అలాగే తనను బినామీగా చిత్రీకరించవద్దని, దేవుడి సాక్షిగా తాను చెబుతున్నవన్నీ వాస్తవాలేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అసత్య ప్రచారాలను మానుకోవాలని మీడియాను వేడుకున్నారు.గతంలో వైఎస్ జగన్, షర్మిల మధ్య జరిగిన ఎంఓయూ ప్రకారం కొన్ని ఆస్తులను బహుమతిగా ఇస్తానని జగన్ పేర్కొన్నారు. వైఎస్ ఫ్యామిలీ ఆస్తులపై ఇంటాబయటా పెద్ద రచ్చ జరుగుతోంది. పలువురు వైసీపీ నేతలు ఈ అంశంపై ప్రెస్ మీట్లు పెట్టి షర్మిలపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో విజయమ్మ అఫిడవిట్ ద్వారా ఆస్తులపై వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించారు. ఇందులో అనేక కీలక అంశాలను ప్రస్తావించారు. వైఎస్సార్ మరణించే వరకు ఉన్న ఆస్తులన్నీ ఉమ్మడి కుటుంబ ఆస్తులే అని స్పష్టం చేశారు. ఆస్తుల పంపకం ఇప్పటివరకు అసలు జరగలేదని ఆమె కుండబద్దలు కొట్టారు. జగన్ ఎంవోయూరాసింది కూడా షర్మిల హక్కును గుర్తించేనని, అది ఏమాత్రం దానం కాదని ఆమె స్పష్టం చేశారు.వైసీపీ నేతలు మీడియాలో చేస్తున్న ప్రచారాన్ని విజయమ్మ గోబెల్స్ ప్రచారంగా అభివర్ణించారు. షర్మిలకు జగన్ వేల కోట్లు ఇచ్చారని ప్రచారం చేయడంపై ఆమె తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇప్పటి వరకు ఇచ్చిన డబ్బు ఆస్తి పంపకం కాదని, వ్యాపార లాభాల నుంచి ఇచ్చిన డివిడెండ్ మాత్రమేనని ఆమె క్లారిటీ ఇచ్చారు.“నిజం ఏమిటో నా దేవుడికి, నా కొడుక్కి తెలుసు” అని అనడం ద్వారా విజయమ్మ ఒక తల్లిగా జగన్ మనస్సాక్షిని తట్టిలేపే ప్రయత్నం చేశారు. తన మేనల్లుడికి, మేనకోడలికి (షర్మిల పిల్లలకు) జగన్ అన్యాయం చేస్తున్నాడని ఆవేదన చెందారు. సరస్వతి సిమెంట్స్‌తో పాటు బెంగళూరులోని యలహంక ప్యాలెస్ కూడా షర్మిలదేనని ఆమె తేల్చి చెప్పారు.రాజకీయ ప్రయోజనాల కోసం తన కుటుంబాన్ని వాడుకోవద్దని ఆమె మీడియాను కోరారు. అసత్యాలు ప్రచారం చేస్తున్న వారెవరైనా సరే, దేవుడి న్యాయమే అంతిమమని ఆమె పేర్కొనడం ద్వారా నైతిక పైచేయి సాధించే ప్రయత్నం చేశారుఈ అఫిడవిట్ ద్వారా విజయమ్మ ఒక ముఖ్యమైన సాక్షిగా మారారు. రేపు కోర్టులో ఆస్తుల వివాదం నడిచినప్పుడు, వైఎస్సార్ బతికున్నప్పుడు ఉన్నవన్నీ కుటుంబ ఆస్తులేనని ఆమె చెప్పిన మాటలు జగన్‌కు ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. షర్మిల ఒంటరిగా పోరాడుతుందనే భావన కలగకుండా, కుటుంబ పెద్దగా విజయమ్మ ఆమె పక్షాన నిలిచారు. వైఎస్సార్ ఆశయం ప్రకారం నలుగురు మనవలకు సమాన వాటా దక్కాలనే పాయింట్‌ను ఆమె బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు.“దేవుని సాక్షిగా నేను రాసినవన్నీ వాస్తవాలే” అని ముగించడం ద్వారా విజయమ్మ ఈ వివాదానికి అత్యున్నత ప్రాధాన్యతను ఇచ్చారు. అధికార బలంతోనో, అబద్ధపు ప్రచారాలతోనో గెలవాలని చూసేవారికి ఆమె పరోక్షంగా చురకలు అంటించారు. వైఎస్ కుటుంబంలో ఆర్థిక చిచ్చు ఇప్పట్లో తగ్గేలా లేదు. వైయస్ కుటుంబ ఆస్తుల వివాదంలో తల్లి విజయమ్మ తాజాగా వేసిన అఫిడవిట్ ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారుతుంది. తన సొంత కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి.. తన మనవలైన షర్మిల పిల్లలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడంటూ ఆమె నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ లో అఫిడవిట్ దాఖలు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి బతికున్నంతవరకు ఆస్తుల పంపకం జరగలేదని.. ఉన్నవన్నీ ఉమ్మడి కుటుంబ ఆస్తులేనని ఆమె తేల్చి చెప్పారు. తన నలుగురు మనవలు, మనవరాళ్లకు ఆస్తులను సమానంగా పంచాలన్నదే రాజశేఖర్ రెడ్డి ఆఖరి కోరికగా, ఆజ్ఞగా ఆమె గుర్తు చేశారు. కొంతకాలంగా వైఎస్ కుటుంబంలో ఆస్తి వివాదం జరుగుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా సరస్వతి సిమెంట్స్ షేర్లతో పాటు ఇతర ఆస్తుల విషయంలో వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో విజయమ్మ తన కుమార్తె షర్మిలకు అండగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జగన్మోహన్ రెడ్డి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ను ఆశ్రయించారు. తన తల్లి షేర్ ను చెల్లెలు షర్మిల దక్కించుకోవడంపై పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గత కొద్దిరోజులుగా వాదనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో విజయమ్మ అఫిడవిట్ దాఖలు చేశారు. జగన్ తన మేనల్లుడు, మేనకోడలికి దక్కాల్సిన వాటాలు ఇవ్వకుండా మోసం చేయడం పై విజయమ్మ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సరస్వతి సిమెంట్స్ షేర్లతో పాటు యలహంక ఇల్లు కూడా షర్మిల దేనని.. ఇది వైయస్సార్ స్వయంగా ఇచ్చిన ఆదేశమని ఆమె స్పష్టం చేశారు. కేవలం రాజకీయ కారణాలతో లేదా ఇతర విభేదాలతో తన చెల్లెలి పిల్లలకు రావాల్సిన ఆస్తులను జగన్ అడ్డుకోవడం ధర్మం కాదని ఆమె ఆ ప్రత్యేక న్యాయస్థానానికి పేర్కొన్నారు. షర్మిల అడుగుతోంది కేవలం తన పిల్లల భవిష్యత్తు కోసం ఆమెకు రావాల్సిన రాజ్యాంగబద్ధమైన వాటాయే తప్ప.. జగన్ ఇచ్చే బహుమతి కాదని కూడా తేల్చి చెప్పారు.జగన్ తన తల్లి మాటలను మన్నించి తన సోదరికి న్యాయం చేస్తారా? లేక ఈ వివాదం రాజకీయ రచ్చగా మారుతుందా? అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. అయితే, రాజకీయ కారణాలు, ఇతర విభేదాల వల్ల ఆ ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు జగన్ ఎన్సీఎల్‌టీని ఆశ్రయించగా, అది తన హక్కు అని షర్మిల వాదిస్తున్నారు. ఇప్పుడు విజయమ్మ నేరుగా రంగంలోకి దిగి షర్మిల వైపు నిలబడటంతో ఈ వివాదం కొత్త మలుపు తిరిగింది.

## జగన్ కుమారుతున్న వ్యూహకర్తలు

విజయవాడ, మార్చి 21, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుతం తన రాజకీయ ప్రస్థానంలో అత్యంత కీలకమైన వ్యూహకర్తల సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. గత ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత, పార్టీని గాడిలో పెట్టేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలు ఒక కొలిక్కి రావడం లేదు. 2019లో అఖండ విజయానికి కారకుడైన ప్రశాంత్ కిషోర్‌ను దూరం చేసుకున్న ఐప్యాక్ పై భారం వేసిన జగన్, ఫలితాల తర్వాత వారిని పూర్తిగా పక్కన పెట్టేశారు. ఎన్నికలకు ముందు ఐప్యాక్ కార్యాలయానికి వెళ్లి మనం సుదీర్ఘ కాలం కలిసి ప్రయాణం చేద్దాం అని చెప్పిన జగన్, ఫలితాల షాక్‌తో నిర్ణయాన్ని మార్చుకున్నరా?.ఐప్యాక్ నిష్క్రమణ తర్వాత వైసీపీ శిబిరంలో పలువురు వ్యూహకర్తల పేర్లు వినిపించాయి. ముఖ్యంగా బీజేపీ కోసం పనిచేసిన అనుభవం ఉన్న శంతను సింగ్ వంటి వారిని లైన్‌లోకి తెచ్చినట్లు ప్రచారం జరిగింది. ఆ తర్వాత మరికొందరు జాతీయ స్థాయి కన్సల్టెంట్లను సంప్రదించినా, జగన్ తీరు , ఆయన ఆలోచనా విధానానికి అనుగుణంగా ఎవరూ ఇమడలేకపోతున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తోంది. తాజాగా ఈషా సింగ్ అనే యువ వ్యూహకర్త పేరు తెరపైకి వచ్చింది. ఈమె గతంలో పలువురు ప్రముఖులకు సోషల్ మీడియా, పొలిటికల్ బ్రాండింగ్ విభాగాల్లో పనిచేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె నేతృత్వంలో వైసీపీకి కొత్త ఇమేజ్ ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం.జగన్ మోహన్ రెడ్డి మనస్తత్వం ప్రకారం ఆయన ఒకసారి నమ్మితే పూర్తి బాధ్యతలు అప్పగిస్తారు, కానీ ఆశించిన ఫలితాలు రాకపోతే అంతే వేగంగా నిర్ణయాలు తీసుకుంటారు. ఆయనకు కేవలం డేటా మాత్రమే కాదు, తన వ్యక్తిత్వాన్ని , క్షేత్రస్థాయి క్యాడర్ భావోద్వేగాలను ప్రతిబింబించే వ్యూహాలు కావాలి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వ్యూహకర్తలు కేవలం సోషల్ మీడియా మేనేజ్‌మెంట్‌కు పరిమితమవుతున్నారే తప్ప, ప్రత్యర్థి కూటమిని ఢీకొట్టే బలమైన రాజకీయ అజెండాను సృష్టించడంలో విఫలమవుతున్నారనే అభిప్రాయం ఉంది.ప్రస్తుత గందరగోళ పరిస్థితుల్లో, కొత్తవారు ఎవరూ నిలదొక్కుకోలేకపోతుండటంతో.. వైసీపీ చివరకు తన పాత మిత్రుడు ప్రశాంత్ కిషోర్ వైపే మళ్ళీ మొగ్గు చూపే అవకాశం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అప్పట్లో పీకే ఇచ్చిన క్షేత్రస్థాయి రిపోర్టులు, అభ్యర్థుల ఎంపికలో ఆయన సలహాలు జగన్‌కు బాగా కలిసి వచ్చాయి. ఒకవేళ కొత్త టీమ్‌లు ఆశించిన స్థాయిలో పార్టీని పుంజుకునేలా చేయలేకపోతే, రాబోయే రోజుల్లో మిషన్ 2029 కోసం జగన్ మళ్ళీ పీకే శిబిరాన్ని ఆశ్రయించినా ఆశ్చర్యపోనక్కర్లేదని చెబుతున్నారు. అయితే పీకే ఆసక్తి చూపిస్తారా అన్నది మాత్రం చెప్పడం కష్టమే.

## కృష్ణా జిల్లాలో దొంగల బీభత్సం?

**తాడిగడపలో భారీ చోరీ**

విజయవాడ,కృష్ణా జిల్లా తాడిగడపలోని మేడసాని వారి వీధిలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో మేడసాని తాతేశ్వరరావు ఇంటిని లక్ష్యంగా చేసుకుని దుండగులు భారీగా నగదు, బంగారం దోచుకెళ్లారు.ఫంక్షన్ నిమిత్తం కుటుంబంతో కలిసి బెంగళూరుకు వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దుండగులు ఇంటి వెనుక కిటికీని కట్ చేసి లోపలికి ప్రవేశించి, అల్మారాలు పగులగొట్టి విలువైన ఆభరణాలు, నగదు అపహరించారు.ఉదయం పనిమనిషి ఇంటికి వచ్చేసరికి వెనుక కిటికీ కట్ చేసి ఉండటం గమనించి వెంటనే యజమానులకు సమాచారం అందించింది. అనంతరం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.అదే వీధిలోని మేడసాని రమేష్ బాబు ఇంటిలో కూడా దొంగతనానికి ప్రయత్నించిన దుండగులు, ఇంట్లో వారు మేల్కొనడంతో గోడ దూకి పరారయ్యారు. పారిపోయే క్రమంలో సమీపంలోని తమలపాకు తోటలో గిల్టు నగలను పడవేసి వెళ్లినట్లు గుర్తించారు.ఘటన స్థలానికి క్లూస్ టీం చేరుకుని ఆధారాలను సేకరిస్తోంది. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

## వడివడిగా రైల్వే జోన్ అడుగులు

విశాఖపట్టణం, మార్చి 21, ఆంధ్రప్రదేశ్ ప్రజల దశాబ్దాల కల అయిన విశాఖపట్నం రైల్వే జోన్ సౌత్ కోస్ట్ రైల్వే - నాఅనీఖీ కార్యకలాపాలు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో కీలక ప్రకటన చేశారు. రాష్ట్ర విభజన హామీల్లో ప్రధానమైన ఈ జోన్ ఏర్పాటుకు సంబంధించి ఇప్పటికే అన్ని అడ్డంకులు తొలిగిపోయాయని, విశాఖలోని ముడసర్లోవ వద్ద రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 52.2 ఎకరాల భూమిని రైల్వే శాఖ స్వాధీనం చేసుకుందని ఆయన వెల్లడించారురైల్వే జోన్ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 106.89 కోట్లు మంజూరు చేయగా, ఇప్పటికే పునాది పనులు పూర్తయ్యాయి. 2025 జనవరిలోనే ఈ ప్రాజెక్టుకు అధికారికంగా శంకుస్థాపన జరిగింది. అయితే, భవన నిర్మాణం పూర్తయ్యే వరకు వేచి చూడకుండా, తక్షణమే పాలన సాగించేందుకు వీలుగా విశాఖలోనిభవనం ది డెక్ ను సిద్ధం చేశారు. త్వరలోనే ఇక్కడి నుండే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించి జనరల్ మేనేజర్ ,ఇతర ఉన్నతాధికారుల నియామక ప్రక్రియ కూడా పూర్తయినట్లు మంత్రి స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే కేటాయింపుల విషయంలో కేంద్రం రికార్డు స్థాయి నిధులు కేటాయిస్తోంది. 2009-14 మధ్య కాలంలో ఏటా సగటున రూ. 886 కోట్లు మాత్రమే ఉండగా, 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఏపీకి ఏకంగా రూ. 9,417 కోట్లు కేటాయించడం విశేషం. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 70,232 కోట్ల విలువైన 39 రైల్వే ప్రాజెక్టులు కొత్త లైన్లు , డబ్లింగ్ పనులతో కలిపి వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. గతంతో పోలిస్తే ట్రాక్ నిర్మాణ వేగం రెట్టింపైందని, ఏటా సగటున 143 కి.మీల మేర కొత్త ట్రాక్ పనులు జరుగుతున్నాయని మంత్రి వివరించారు. కొత్త ప్రాజెక్టుల విషయానికి వస్తే, అమరావతి రాజధాని ప్రాంతాన్ని అనుసంధానిస్తూ ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు మధ్య 57 కి.మీల కొత్త రైల్వే లైన్ కోసం రూ. 2047 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. దీనికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. అలాగే విజయవాడ-గూడూరు మూడవ లైన్, గుంతకల్-గుంటూరు డబ్లింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఇవి పూర్తయితే ఏపీలో రైలు ప్రయాణం మరింత వేగవంతం కావడమే కాకుండా రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని పేర్కొన్నారు.మొత్తానికి, విశాఖ రైల్వే జోన్ కార్యరూపం దాల్చడం మరియు భారీ స్థాయిలో నిధుల కేటాయింపులు జరగడం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేయనుంది. ఉత్తరాంధ్ర ప్రజల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ రైల్వే శాఖ చేపట్టిన ఈ చర్యలు రాష్ట్ర రవాణా ముఖచిత్రాన్ని మార్చనున్నాయి. త్వరలోనే విశాఖ నుంచి జోన్ పాలన ప్రారంభం కానుండటం గమనార్హం.

## మంగళగిరి మోడల్ సాధ్యమేనా

గుంటూరు మార్చి 21, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో యువనేత, మంత్రి నారా లోకేష్ తన పనితీరుతో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు. గత ఎన్నికల్లో మంగళగిరి నుంచి రికార్డు మెజారిటీతో విజయం సాధించిన తర్వాత, నియోజకవర్గ అభివృద్ధి , ప్రజా సంక్షేమం విషయంలో ఆయన అనుసరిస్తున్న వ్యూహాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అయితే, లోకేష్ సృష్టిస్తున్న ఈ స్టాండర్డ్ ను అందుకోవడంలో సొంత పార్టీ ఎమ్మెల్యేలు మాత్రం వెనుకబడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నారా లోకేష్ మంగళగిరిలో కేవలం ఒక ఎమ్మెల్యేగా కాకుండా, ఒక వ్యవస్థగా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. మంత్రిగా రాష్ట్రస్థాయి బాధ్యతల్లో అత్యంత బిజీగా ఉన్నప్పటికీ, తన నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అటు ఐటీ, విద్యాశాఖల మంత్రిగా సచివాలయంలో ఫైళ్లను క్లియర్ చేస్తూనే, ఇటు మంగళగిరిలోని పాఠశాలలకు ఆకస్మిక తనిఖీలకు వెళ్లడం, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడం వంటి చర్యల ద్వారా గ్రౌండ్ లెవల్‌లో బలమైన ముద్ర వేస్తున్నారు. పర్యటనల్లో ప్రోటోకాల్ ఆడంబరాలు లేకుండా సామాన్యుడిలా ప్రజల మధ్యకు వెళ్లడం ఆయన పనితీరులోని ప్రత్యేకత.లోకేష్ తనను తాను ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుకుంటున్న తరుణంలో, టీడీపీలోని చాలామంది ఎమ్మెల్యేలు మాత్రం పాత ధోరణిలోనే సాగుతున్నారు. నియోజకవర్గాల అభివృద్ధి కంటే వ్యక్తిగత ఆధిపత్యం, స్థానిక వివాదాలు మరియు కాంట్రాక్టుల చుట్టూ కొందరు నేతలు తిరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. లోకేష్ తరహాలో టెక్నాలజీని వాడుకోవడం లేదా సోషల్ మీడియా ద్వారా ప్రజలతో నిరంతరం టచ్‌లో ఉండటం వంటి అంశాలను వీరు లైట్ తీసుకుంటున్నారు. ఫలితంగా, కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ ప్రతిష్ట దెబ్బతినడమే కాకుండా, ఎమ్మెల్యేలు వివాదాల్లో చిక్కుకుంటున్నారు.లోకేష్ పనితీరును అందరూ అనుసరించాలని టీడీపీ హైకమాండ్ బహిరంగంగా ఆదేశాలు ఇస్తున్నట్లు కనిపిస్తున్నా, క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలను మోటివేట్ చేయడంలో మాత్రం పెద్దగా ఆసక్తి చూపడం లేదనే విశ్లేషణలు వస్తున్నాయి. బహుశా సీనియర్ ఎమ్మెల్యేల పనితీరును ఒక్కసారిగా మార్చడం సాధ్యం కాదన్న ఉద్దేశంతో అధిష్టానం ఉందేమో కానీ, లోకేష్ సాధిస్తున్న ఫలితాలను చూసైనా నేతలు మారాలన్న ఒత్తిడి క్యాడర్ నుంచి పెరుగుతోంది. లోకేష్ తన శాఖల్లో చూపిస్తున్న వేగాన్ని పార్టీ యంత్రాంగం మొత్తం అందిపుచ్చుకోలేకపోవడం ఒక లోపంగా కనిపిస్తోంది.రాజకీయాల్లో ఇప్పుడు వ్యక్తిగత ఇమేజ్ కంటే ప్రజాబలం ముఖ్యం. లోకేష్ తన ఇమేజ్‌ను మంగళగిరిలో చేసిన సేవా కార్యక్రమాల ద్వారా పెంచుకున్నారు. కానీ, చాలామంది ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో కేవలం ఎన్నికల సమయంలోనే కనిపిస్తారన్న ముద్రను చెరిపేసుకోలేకపోతున్నారు. లోకేష్ సెట్ చేసిన స్టాండర్డ్స్ ఒక రకంగా టీడీపీ నేతలకు సవాల్‌గా మారాయి. ఆయన వేగాన్ని తట్టుకుని నిలబడాలంటే, ఎమ్మెల్యేలు తమ పనితీరును సమూలంగా మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నారా లోకేష్ ఇప్పుడు ‘నెక్స్ట్ జనరేషన్’ లీడర్‌గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటున్నారు. కేవలం లోకేష్ ఒక్కరు కష్టపడితే సరిపోదని, పార్టీలోని ఎమ్మెల్యేలందరూ అదే స్థాయిలో కష్టపడితేనే 2029 ఎన్నికల నాటికి టీడీపీ మళ్ళీ తిరుగులేని శక్తిగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరి లోకేష్‌ను చూసి ఈ ఎమ్మెల్యేలు ఎప్పుడు చక్కబడతారో వేచి చూడాలి.

## దేవాన్ష్ జన్మదినం


**శ్రీవారిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు కుటుంబం**

తిరుమల,తిరుమలలో వేంకటేశ్వర స్వామిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ముఖ్యమంత్రి హోదా లో మహా ద్వారా ప్రవేశ అవకాశం ఉన్నా సామాన్య భక్తుల్లా శ్రీవారి దర్శనానికి సీఎం చంద్రబాబు కుటుంబం వచ్చింది. ఎప్పుడు శ్రీవారి దర్శనానికి వెళ్ళినా వైకుంఠం క్యూ కాంప్లెక్సు నుంచే అయన దర్శనానికి వెళ్తున్నారు. మనవడు దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీవారి దర్శనానికి సీఎం చంద్రబాబు కుటుంబం వచ్చింది. ముఖ్యమంత్రి వెంట ఆయన సతీమణి భువనేశ్వరి, మంత్రి లోకేష్, ఆయన సతీమణి నారా బ్రాహ్మణి, దేవాన్ష్ వున్నారు.శ్రీవారి దర్శనం అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నదాన కాంప్లెక్స్ లో అన్న ప్రసాద వితరణ చేసారు. ఒక్కరోజు అన్నదానానికి వ్యయం అయ్యే రూ.44 లక్షల విరాళాన్ని ఇప్పటికే అయన అందించారు. ఇప్పటికీ 12 మార్లు అన్నదానానికి ఎస్వీ అన్నదాన ట్రస్ట్ కు విరాళం సీఎం చంద్రబాబు ఇచ్చారు.

## వార్నింగ్ లతో సరి...

విజయవాడ, మార్చి 21,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో టీడీపీ వ్యవహార శైలి పై ఇటీవల చర్చలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా పార్టీ నేతల ప్రవర్తనపై ఆరోపణలు వస్తున్నప్పటికీ, వాటిపై కఠిన చర్యలు తీసుకోవడంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మృదువైన వైఖరిని అవలంబిస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. నాయకులు దారి తప్పుతున్నారని సమీక్షలు నిర్వహించడం, వారిని హెచ్చరించడం వరకే పరిమితమవుతున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఇటీవల ఏలూరు ( ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ వ్యవహారం ఈ చర్చకు మరింత బలం చేకూర్చింది. ఇప్పటికే 2024లో డ్రగ్స్ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న ఆయనపై మరోసారి అదే విధమైన ఆరోపణలు రావడం పార్టీకి ఇబ్బందికర పరిస్థితిని తీసుకొచ్చింది. గతంలో కూడా ఈ విషయంపై సీరియస్‌గా స్పందించినట్టు ప్రకటించినప్పటికీ, వాస్తవానికి కఠిన చర్యలు తీసుకోకపోవడం ఇప్పుడు విమర్శలకు దారితీస్తోంది.చంద్రబాబు పాలనలో విజన్, అభివృద్ధి, పారదర్శకత వంటి అంశాలు ప్రాధాన్యం పొందుతున్నప్పటికీ, పార్టీ అంతర్గత వ్యవహారాల్లో మాత్రం క్రమశిక్షణ లోపిస్తున్నదన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## జనసేనతో బాలినేని...కొలిక్కి వచ్చినట్టేనా



ఒంగోలు, మార్చి 21, ప్రకాశం జిల్లా రాజకీయాల్లో సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి చుట్టూ గత కొద్దిరోజులుగా నడుస్తున్న రాజకీయ ఉత్కంఠకు తెరపడింది. ఆయన జనసేనను వీడి తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) గూటికి చేరుతారనే ప్రచారానికి పవన్ కల్యాణ్‌తో జరిగిన భేటీతో చెక్ పడింది.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ‘ఒంగోలు గిత్త’గా పేరుగాంచిన బాలినేని శ్రీనివాస రెడ్డి, ఎన్నికల అనంతరం వైసీపీని వీడి జనసేనలో చేరడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే, గత వారం రోజులుగా ఆయన పార్టీ మారుతున్నారనే వార్తలు సోషల్ మీడియాలో, ముఖ్యంగా వైసీపీ అనుకూల మీడియా వర్గాల్లో జోరుగా ప్రచారమయ్యాయి.వార్తా సేవబాలినేని వైసీపీని వీడి జనసేనలో చేరినప్పటికీ, పాత పార్టీ నేతలతో ఆయనకు ఉన్న సంబంధాలు, ప్రకాశం జిల్లాలో మారిన రాజకీయ సమీకరణల నేపథ్యంలో ఆయన అసంతృప్తిగా ఉన్నారనే వార్తలు పుట్టుకొచ్చాయి. “బాలినేని మళ్ళీ సొంత గూటికి” అనే శీర్షికలతో వైసీపీ సోషల్ మీడియా విభాగం పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించింది. జగన్ మోహన్ రెడ్డి పట్ల ఆయనకు ఉన్న సానుకూలతను అస్త్రంగా చేసుకుని, ఆయన జనసేనలో ఇమడలేకపోతున్నారనే సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం జరిగింది.అయితే అలాంటి ఊహాగానాలకు ముగింపు పలుకుతూ బుధవారం బాలినేని శ్రీనివాస రెడ్డి మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఆయన కుమారుడు ప్రణీత్ రెడ్డి కూడా పాల్గొనడం విశేషం. కేవలం మర్యాదపూర్వక భేటీ మాత్రమే కాకుండా, జిల్లా రాజకీయాలు, భవిష్యత్తు కార్యాచరణపై పవన్‌తో ఆయన సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఇవాళ ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన విడుదల చేసిన పోస్టర్లలో పవన్ కల్యాణ్ ఫోటోను ప్రముఖంగా ఉంచడం ద్వారా, తాను జనసేనలోనే కొనసాగుతున్నాననే స్పష్టమైన సందేశాన్ని కేడర్‌కు, ప్రత్యర్థి పార్టీలకు పంపారు.బాలినేని పార్టీ మారుతున్నారనేది వైసీపీ ఆడుతున్న ‘మైండ్ గేమ్’ అని ఆయన వర్గీయులు చెప్తున్నారు. జిల్లాలో జనసేన బలపడకుండా చూసేందుకు, కార్యకర్తల్లో గందరగోళం సృష్టించేందుకే ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారు మండిపడుతున్నారు. ఒక సీనియర్ నేత పార్టీ మారి, మళ్ళీ వెనక్కి వస్తున్నారనే ప్రచారం ద్వారా జనసేన ప్రతిష్టను తగ్గించాలనుకుంటున్నారని చెప్తున్నారు. బాలినేని వెంట వచ్చిన అనుచరుల్లో అభద్రతా భావాన్ని నింపాలనుకుంటున్నారనేది వారి ఆరోపణ.వార్తా సేవప్రకాశం జిల్లాలో బాలినేనికి బలమైన కేడర్ ఉంది. ఆయన జనసేనలో ఉండటం కూటమికి పెద్ద ప్లస్ పాయింట్. ఒకవేళ ఆయన నిజంగానే వెనుదిరిగితే జిల్లాలో జనసేన డీలా పడే అవకాశం ఉండేది. పవన్ కల్యాణ్ కూడా బాలినేని అనుభవాన్ని జిల్లా అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి వాడుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం.

# పరగడుపునే అల్లం రసాన్ని తాగండి- డయాబెటిస్, హైబీపీకి చెక్..!!



అల్లం ప్రతీ ఇంటా ఉంటుంది. ఆహార పదార్థాల్లో ఎక్కువగా వినియోగిస్తాం. అల్లం రుచి.. వాసన మాత్రమే కాదు. ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఆయుర్వేద ప్రకారం అల్లంకు ఎంతగానో ప్రాము ఖ్యత ఉంది. పలు రకాల ఔషధాల తయారీకి కూడా అల్లాన్ని ఉపయోగిస్తుంటారు. రోజూ ఉదయం పరగడుపునే 1 టీస్పూన్ అల్లం రసం సేవిస్తే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అల్లంలో ఉండే అనేక సమ్మేళనాలు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. జీర్ణ వ్యవస్థ మొదలు రక్తపోటు నియంత్రణ వరకు అల్లం మేలు చేస్తుందని చెబుతున్నారు. అల్లంలో ఉన్న ఔషధ గుణాలు పలు రకాల అరోగ్య సమస్యల పరిష్కారినికి మేలు చేస్తాయి. అల్లం రసం తాగడం వల్ల జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. దీంతో జీర్ణ శక్తి పెరుగుతుంది. అల్లంలో జింజరాల్స్, షోగోల్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఆహారం సులభంగా కదిలేలా చేస్తాయి. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అలాగే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణశక్తి పెరుగుతుంది. కడుపు ఉబ్బరం, అజీర్తి, గ్యాస్, పొట్టలో అసౌకర్యం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మెటబాలిజం కూడా పెరుగుతుంది. అధిక బరువు తగ్గటానికి అ?లం దోహదం చేస్తుంది. అల్లం రసాన్ని పరగడుపునే సేవిస్తుంటే అందులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్ సమస్యలు ఉన్నవారికి అల్లం రసంతో ఉపశమనం ఉంటుంది. అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ సమ్మేళనాలు అధికంగా ఉండడం వల్ల ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూ లించి శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఇన్‌ఫెక్షన్లు, రోగాలకు శరీరం వ్యతిరేకం గా పోరాడుతుంది. అల్లం రసం సేవించడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయో గించుకుంటుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయ. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ఇక, అల్లం రసం తాగడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలోకి వస్తుంది చెబుతున్నారు. అల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. శరీరంలోని అంతర్గత వాపులు తగ్గిపోతాయి. దీంతో రోజంతా ఉత్సాహంగా ఉంటారు. ఇలా అల్లం రసం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు

# కీళ్ళ నొప్పులతో ఈ ఆహారాలు తింటున్నారా? నరకం చూస్తారు జాగ్రత్త!



చాలామంది ప్రస్తుత సమాజంలో కీళ్లనొప్పులతో బాధపడుతున్నారు. శరీరంలోని రెండు ఎముకల జాయింట్ల వద్ద కలిగే నొప్పి, మంట, వాపు వంటి వాటిని కీళ్ళనొప్పులుగా చెప్తారు. వీటినే ఆర్థరైటిస్ అంటారు. ప్రస్తుతం చాలా తీవ్రమైన కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. కీళ్ల నొప్పులు ఉన్నవారు వాటిని తగ్గించుకోవడానికి వైద్యుల వద్దకు వెళ్లి చికిత్స తీసుకోవడం మాత్రమే కాకుండా ఆహారపు అలవాట్లను, జీవనశైలిని మార్చుకోవాలి. కీళ్ళ నొప్పులు ఉంటే ఈ ఆహారాలు తినొద్దు ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను తింటే కీళ్ల నొప్పులు మరింత తీవ్రతరమై జీవితం దుర్భరంగా మారుతుంది. కీళ్ల నొప్పులు ఉన్నవారు ఎటువంటి ఆహారాలను నివారించడం మంచిది. ఏమి తినకుండా ఉంటే కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. కీళ్ల నొప్పులతో బాధపడేవారు ప్రాసెస్ చేసిన ఆహారాలను అస్సలు తినకూడదు. ఈ ఆహారాలతో కీళ్ళనొప్పులు తీవ్రం చక్కెర అధికంగా ఉండే ఆహారాలను, డీప్ ఫ్రై చేసిన ఆహారాలను, జంక్ ఫుడ్స్ ను తినకుండా ఉండడం మంచిది ఈ ఆహారాలతో కీళ్ల నొప్పులు తీవ్రతరం అవుతాయి. రెడ్ మీట్ ను, వేయించిన ఆహారాలను అస్సలు తీసుకోకూడదు. ఈ ఆహారాలలో చక్కెర, ఉప్పు మరియు అనారోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి నొప్పిని, వాపును పెంచుతాయి. ఇవి తీసుకున్నా సరే కీళ్ళ నొప్పులు బాధిస్తాయి... జాగ్రత్త అంతేకాదు కీళ్ల నొప్పులు ఎక్కువగా ఉన్నవారు కొన్ని పాల ఉత్పత్తులను తీసుకోకుండా ఉంటే మంచిది .ముఖ్యంగా జున్ను, వెన్న వంటి వాటిని తినకుండా ఉంటే మంచిది. ఇవి కీళ్ల నొప్పులను మరింత పెంచుతాయి. మద్యం తీసుకోవడం వల్ల కూడా కీళ్ల నొప్పులు, వాపులు పెరుగుతాయి. మద్యం తీసుకుంటే ఇతర అనారోగ్య సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంటుంది. కనుక కీళ్ల నొప్పులతో బాధపడేవారు వీటిని తీసుకోకుండా ఉంటేనే మంచిది. 5 ఉప్పు, సంతృప్త కొవ్వులు, ప్యూరిన్ ల విషయంలో జాగ్రత్త అంతేకాదు తీసుకునే ఆహారంలో అధికంగా ఉప్పు ఉన్నా, అధికంగా సంతృప్త కొవ్వులు ఉన్నా, అధికంగా ప్యూరిన్ లు ఉన్న ఆహారం తీసుకుంటున్నా ఇవి కీళ్లనొప్పుల సమస్యను మరింత పెంచుతాయి. కూల్ డ్రింకులు కూడా కీళ్ల నొప్పుల ప్రమాదాన్ని పెంచుతాయి. కనుక కీళ్ల నొప్పులతో బాధపడేవారు ఈ ఆహారాలకు దూరంగా ఉంటేనే మంచిది.

# బ్రౌన్ రైస్ అందరూ తినొచ్చా, ఏది బెస్ట్ – వీరు దూరంగా ఉండాల్సిందే..!!

తెల్ల బియ్యం.. బ్రౌన్ రౌస్. ఈ రెండింట్లో ఆరోగ్యానికి ఏది మంచింది. ఈ మధ్య కాలంలో బ్రౌన్ రైస్ వినియోగం బాగా పెరిగింది. ఆరోగ్య పరంగా బ్రైన్ రైస్ మంచి ఫలితాలు ఇస్తుందనేది నిపుణులు చెబుతున్న మాట. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో, ప్రీడయాబెటిస్ లక్షణాలను నివారించడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు తెల్ల బియ్యం కంటే బ్రౌన్ రైస్?ను వైద్యులు సిఫార్స్ చేస్తుంటారు. ఎందుకుంటే బ్రౌన్ రైస్ ఆరోగ్యకరమైనదిగా పరిగణించడానికి ప్రధాన కారణాల్లో ఫైబర్ కంటెంట్ అని నిపుణులు చెబుతున్నారు. ఒక కప్పు బ్రౌన్ రైస్?లో 3.5 గ్రాముల ఫైబర్ ఉంటే తెల్లబియ్యంలో 0.6 గ్రాముల ఫైబర్ మాత్రమే ఉంటుంది. బ్రౌన్ రైస్ జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుం దని, రోజంతా కడుపు నిండిన అనుభూతి కలుగుతుందని పేర్కొన్నారు. దీంతో బరువు అదుపులో ఉంటుంది. బ్రౌన్ రైస్?లో మెగ్నీషియం, ఫాస్ఫరస్, మాంగనీస్ వంటి పోషకాలతో పాటు నియా సిన్, థయామిన్ వంటి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. డయాబెటిస్ ఉన్న వారికి ఇది మంచి పోషక ఆహారం గా నిపుణులు సూచిస్తున్నారు. బ్రౌన్ రైస్ లో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటుంది. తెల్ల బియ్యం తినడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది,

# గ్లకోమా ఎందుకు వస్తుంది? ఎంత డేంజర్ ?

గ్లకోమా... ఒక ముఖ్యమైన కంటి పరిస్థితి. ఇది ప్రారంభంలో పరిష్కరించకపోతే దృష్టి నష్టానికి దారితీస్తుంది. గ్లకోమా విషయంలో ప్రతి ఒక్కరిలోను కచ్చితంగా అవగాహన అవసరం. అసలు గ్లకోమా ఎందుకు వస్తుంది? ఏ కారణంతో గ్లకోమా వస్తుంది? గ్లకోమా వచ్చినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి? నివారణ పద్ధతులు ఏమిటి? వంటివి ప్రతి ఒక్కరు కచ్చితంగా తెలుసుకోవాలి. గ్లకోమా వస్తే దృష్టి నష్టం గ్లకోమా అంటే కంటి నరాలు దెబ్బ తినడం వల్ల కలిగే వ్యాధుల సమితి. ఇది కంటి నరం నుండి మెదడుకు సమాచారాన్ని పంపుతుంది. ఒకవేళ ఇది దెబ్బతింటే అది దృష్టి నష్టానికి దారి తీస్తుంది. సాధారణంగా కంటి లోపల ఒత్తిడి పెరగడం వల్ల కంటి లోపల నరాలు దెబ్బ తినడం వల్ల ఈ సమస్య వస్తుంది. గ్లకోమా సమస్య వస్తే రోగి ఒక్కసారిగా కంటి చూపును కోల్పోయే ప్రమాదం ఉంటుంది. గ్లకోమా వచ్చేది ఈ కారణాలతో కాబట్టి ఈ కంటి సమస్యను అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు. తరచుగా కంటి అధిక



ఒత్తిడి కారణంగా గ్లకోమా వస్తుంది. దీనికి చికిత్స చేయకపోతే ఊహించని నష్టం కలుగుతుంది. ముఖ్యంగా గ్లకోమా సమస్య వచ్చినప్పుడు దృష్టి మసకబారినట్టు కనిపిస్తుంది. లైట్ చుట్టూ హాలోగా, అలాగే పరిధి దృష్టి కూడా క్రమంగా కోల్పోవడం కనిపిస్తుంది. సాధారణ కంటి పరీక్షల ద్వారా ప్రారంభ గుర్తింపు చేసినట్లయితే దీనిని సమర్థవంతంగా నిర్వహించడానికి వీలవుతుంది. ఖనీలివతీవట ఃఎ గ్లకోమా విషయంలో వీరు జాగ్రత్త 45 ఏళ్లు పైబడిన వారిలోనూ అలాగే ఫ్యామిలీ హిస్టరీలో గ్లకోమా ఉన్న వారిలోనూ గ్లకోమా విషయంలో అప్రమత్తంగా ఉండాలి. సమతుల్యమైన ఆహారం తీసుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం, కంటి ఒత్తిడిని నిర్వహించడంలో మరియు ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.చాలామందిలో ప్రారంభ దశలో గ్లకోమా లక్షణాలు కనిపించవు. చూపు మసకబారటం, చుట్టుపక్కల దృశ్యం కనిపించకపోవడం, కాంతి వలయాలు కనిపించడం వంటి లక్షణాలు మాత్రమే కనిపిస్తాయి గ్లకోమాను ఇలా గుర్తిస్తారు ఇక తీవ్రమైన గ్లకోమా లో కంటి నొప్పి, తలనొప్పి, వికారం మరియు వాంతులు కూడా కనిపిస్తాయి. కొన్ని సందర్భాలలో లక్షణాలు లేకపోయినా సాధారణ కంటి పరీక్షల ద్వారా గుర్తించవచ్చు. కంటి ఒత్తిడిని కొలవడం, కంటి నరాలను పరిశీలించడం మరియు దృష్టి క్షేత్రాన్ని పరీక్షించడం ద్వారా గుర్తిస్తారు. గ్లకోమా ని గుర్తించి చికిత్స చేయకపోతే దృష్టి నష్టపోయే ప్రమాదం ఉంటుంది. కనుక గ్లకోమా విషయంలో కచ్చితంగా జాగ్రత్తగా ఉండాలి.

# ఈ సీజన్ లో డయాబెటిస్ రోగులకు సూపర్ పండు ఇదే!



నేరేడు పండు.. వర్షాకాలంలో దొరికే అద్భుతమైన పండు. చాలామంది డయాబెటిస్ బాధితులు ఏ పండ్లు తినాలి అని ఆలోచిస్తూ ఉంటారు. వర్షాకాలంలో దొరికే ఈ సీజనల్ పండు డయాబెటిస్ బాధితులకు ఎంతో బాగా ఉపయోగపడుతుంది. నేరేడు పండు తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యల నుంచి బయటపడతారు నేరేడు పండ్లు మధుమేహాన్ని కంట్రోల్ చేయడంతో పాటు బరువు తగ్గడంలో దోహదం చేస్తాయి. నేరేడు పండ్లలో ఫుల్ పోషకాలు ప్రకృతి సిద్ధంగా లభించే నేరేడు పండ్లు మనకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వడానికి ఎంతో బాగా ఉపయోగపడతాయి. నేరేడు పండులో ఫుల్ గా పోషకాలు ఉంటాయి. నేరేడు పండులో విటమిన్ సి, విటమిన్ బి, క్యాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్ తో పాటు ఇతర పోషకాలు ఉంటాయి. నేరేడు పండులో పుష్కలంగా ఉండే పోషకాలు మన శరీరానికి కావలసిన ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. డయాబెటిస్ బాధితులకు బెస్ట్ పండ్లు నేరేడు పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయం చేస్తుంది. నేరేడు పండు గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే పండు, కాబట్టి ఇది డయాబెటిస్ పేషెంట్స్ కు ఎంతో బాగా పనిచేస్తుంది.

అయినప్పటికీ డయాబెటిస్ పేషెంట్స్ నేరేడు పండ్లను కూడా ఎక్కువ తినకూడదు. 10 నుండి 12 పండ్లను మాత్రమే తినాలి. 5 5 00:03 / 01:59 నేరేడు పండ్లతో ఆరోగ్యం నేరేడు పండ్లను తినడం వల్ల రక్తంలోని హిమోగ్లోబిన్ సమతుల్యం అవుతుంది. నేరేడు పండ్లలో ఉండే విటమిన్ సి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నేరేడు పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మన చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని భావించేవారికి నేరేడు పండ్లు ఒక మంచి ఎంపిక. ? నేరేడు పండ్లు ఇలాగే తినాలి నేరేడు పండ్లు మన శరీరంలో వ్యర్థాలను బయటకు పంపించడానికి, కడుపుని శుభ్రం చేయడానికి, జీర్ణశక్తిని మెరుగుపరచడానికి దోహదం చేస్తాయి. అన్నిటికంటే డయాబెటిస్ బాధితులకు ఎంతో బాగా ఉపయోగపడే నేరేడు పండ్లను తినండి అయితే ముఖ్యంగా మితంగా తినాలి అనే విషయాన్ని ప్రతి ఒక్కరు కచ్చితంగా గుర్తు పెట్టుకోండి.

# బెస్ట్ బ్రేక్ ఫాస్ట్ ఈ సీజనల్ ఫ్రూట్స్.. ట్రై చెయ్యండి!

ఆహారంలో సీజనల్ పండ్లకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. సమతుల్యమైన ఆహారం కోసం సీజనల్ పండ్లు తినడం చాలా ముఖ్యం. పండ్లు పోషక విలువలతో నిండినవి. ఇవి మన ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు మద్దతును ఇస్తాయి. మన ఆరోగ్యాన్ని కాపాడుతాయి. అయితే సీజనల్ పండ్లను తినాలనుకునేవారు ప్రతి నెలకు సరైన పండ్లను ఎంచుకోవడంతో పాటు ఉదయం అల్పాహారంగా పండ్లతో ఆహారాన్ని ప్రారంభిస్తే మంచిదని పోషకాహార నిపుణులు చెప్తున్నారు. జనవరి నుండి మార్చి వరకు సిట్రస్ పండ్లు సంవత్సరం మొదటి త్రైమాసికంలో, నారింజలు, ద్రాక్ష పండ్లు మరియు నిమ్మకాయలు వంటి సిట్రస్ పండ్లు సమృద్ధిగా ఉంటాయి. ఈ పండ్లు విటమిన్ అ తో సమృద్ధిగా ఉంటాయి. ఈ పండ్లు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వాటిని మీ ఆహారంలో చేర్చడం శీతాకాలంలో సాధారణంగా ఉండే జలుబు మరియు ఫ్లూను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. ఇవి మీ ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తాయి. ఏప్రిల్ నుండి జూన్ వరకు బెర్రీలు ఏప్రిల్ నుండి జూన్ వరకు స్ట్రాబెర్రీలు మరియు బ్లూబెర్రీలు వంటి బెర్రీలు అందుబాటులోకి వస్తాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైబర్ వంటి వాటితో పుష్కలంగా ఉంటాయి. పుచ్చకాయలు, కర్బూజా పండ్లు కూడా ఈ సీజన్లోకి వస్తాయి. ఇక మామిడి పండ్లు కూడా ఇదే సీజన్ లో వస్తాయి, వీటిని తింటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఆరోగ్యంగా ఉండటానికి దోహదం చేస్తుంది. జూలై నుండి సెప్టెంబర్: చెర్రీ, ప్లమ్ పండ్లు జులై నుండి సెప్టెంబర్ పీచెస్, ప్లమ్స్ మరియు చెర్రీ పండ్లను తెస్తుంది. ఈ పండ్లు తీపి మరియు రసభరితంగా ఉంటాయి. ఇవి విటమిన్ ం మరియు అని అందిస్తాయి, చర్మ ఆరోగ్యం మరియు దృష్టిని ప్రోత్సహిస్తాయి.? అక్టోబర్ నుండి డిసెంబర్: ఆపిల్స్ మరియు పియర్స్ ఆపిల్స్ మరియు పియర్స్ అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు మనకు బాగా దొరుకుతాయి. ఫైబర్ సమృద్ధిగా ఉండే వీటివల్ల జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఎక్కువసేపు తృప్తిగా ఉంచుతుంది. ఇవి తింటే కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.మీ ఆహారంలో సీజనల్ పండ్లను చేర్చడం రుచిని మెరుగుపరచడమే కాకుండా మొత్తం ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుంది.






# పంజాబ్ అయ్యేనా కింగ్స్?

పంజాబ్ అయ్యేనా ఐపీఎల్ చరిత్రలో ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేకపోవడం పంజాబ్ కింగ్స్ నిలకడలేని ఫామ్‌ను ఎత్తి చూపుతోంది. ఇప్పటిదాకా జరిగిన మొత్తం 18 సీజన్‌లలో ఈ జట్టు రెండుసార్లు (2014, 2025) మాత్రమే ఫైనల్‌కు వచ్చింది. అయితే, గత సంవత్సరం జట్టును సమూలంగా ప్రక్షాళించడం పంజాబ్‌కు కలిసి వచ్చింది. ముఖ్యంగా శ్రేయాస్ అయ్యర్‌ను భారీ ధరకు దక్కించుకుంది. అంతేకాదు అతడికి జట్టు పగ్గాలు అప్పగించింది. తనపై వెచ్చించిన మొత్తానికి, ఫ్రాంచైజీ యాజమాన్యం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా శ్రేయాస్ అయ్యర్ జట్టును నిరుడు తుదిపోరుకు తీసుకొచ్చాడు. ఈనేపథ్యంలో ప్రధాన ఆటగాళ్లను రిటైన్ చేసుకున్న పంజాబ్ రన్నర్‌వగా నిలిచిన ఆత్మవిశ్వాసంతో ఈ సీజన్‌కు సై అంటోంది. మరి.. శ్రేయాస్ సారథ్యంలో పంజాబ్ ఈసారైనా 'కింగ్స్' అవుతుందా..? విదేశీ ఆల్‌రౌండర్లు పంజాబ్‌కు ప్రధాన బలం. మార్కస్ స్టొయినిస్, మార్కో యాన్సెన్, అజ్మతుల్లా ఒమర్జాయ్, మిచెల్ ఒవెన్, కూపర్ కానొలీ బంతిని ఎంత బలంగా బాది భారీ




షాట్లు సాధించగలరో..అదే బంతితో ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పు తిప్పలు పెట్టగలరు. పైగా ప్రపంచ వ్యాప్తంగా పలు అంతర్జాతీయ ఫ్రాంచైజీ లీగ్‌లలో ఆడుతున్న అపార అనుభవం ఆ ఐదుగురు ఆల్‌రౌండర్ల సొంతం. ప్రియాన్ష్ ఆర్యా, ప్రభ్‌సిమ్రన్ సింగ్ దూకుడైన బ్యాటింగ్‌తో స్కోరుబోర్డును పరుగులు పెట్టించగలరు. నిరుడు 400కుపైగా రన్స్ చేసిన ఆర్యా రెండో బెస్ట్ స్ట్రయిక్ రేట్ బ్యాటర్‌గా నిలిచాడు. ఓపెనర్లు ఇచ్చిన శుభారంభాలను కొనసాగించేందుకు శ్రేయాస్ ఎలాగూ ఉంటాడు. అర్ష్‌దీప్, ఫెర్గూసన్, యాన్సెన్, చాహల్‌తో పేస్, స్పిన్ బౌలింగ్‌లో వైవిధ్యం పంజాబ్‌కు కలిసి వచ్చే అంశం. పటిష్టమైన రిజర్వ్ బెంచ్ అదనపు బలం.

**బలహీనత** పెద్దగా అనుభవంలేని భారత ఆటగాళ్లు జట్టులో ఉండడం పంజాబ్ కింగ్స్ బలహీనత. కెప్టెన్ అయ్యర్ మినహా ప్రియాన్ష్, శశాంక్ సింగ్, వధేరా, హర్‌ప్రీత్ బ్రార్, ముషీర్ ఖాన్, వైశాఖ్‌లకు అత్యున్నత స్థాయి ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడింది తక్కువ. వీరందరిలో ప్రతిభకు కొదవ లేకపోయినా నిలకడగా రాణించలేకపోవడం, ఒత్తిడి సమయాల్లో ఆడిన అనుభవం పెద్దగా లేకపోవడం కీలక సమయాల్లో జట్టును దెబ్బతీస్తోంది. అలాగే చాహల్ మినహా పేరు కలిగిన మరో స్పిన్నర్ లేకపోవడం లోటు.

**జట్టు** స్వదేశీ ఆటగాళ్లు: శ్రేయాస్ (కెప్టెన్), ప్రియాన్ష్ ఆర్యా, ప్రభ్ సిమ్రన్ సింగ్ (కీపర్), నేహల్ వధేరా, శశాంక్ సింగ్, విజయ్ కుమార్ వైశాఖ్, అర్ష్‌దీప్ సింగ్, యుజువేంద్ర చాహల్, హర్‌ప్రీత్ బ్రార్, సూర్యాన్ష్ షెగ్డే, విష్ణు వినోద్ (కీపర్), యశ్ ఠాకూర్, ముషీర్ ఖాన్, హర్నూర్ సింగ్, పైలా అవినాశ్, ప్రవీణ్ దూబె, విశాల్ నిషాద్.విదేశీ ఆటగాళ్లు: స్టొయినిస్, యాన్సెన్, అజ్మతుల్లా ఒమర్జాయ్, జేవియర్ బార్ట్‌లెట్, మిచెల్ ఒవెన్, ఫెర్గూసన్, కూపర్ కానొలీ, బెన్ ద్వార్షుయిస్.

# సీఎస్కే ఫ్యాన్స్‌కు బిగ్ షాక్.. ధోనీకి ఏమైంది?

ఐపీఎల్ 19 సీజన్ మార్చి 28న ప్రారంభం కానున్నసంగతి తెలిసిందే. ఐపీఎల్ ప్రారంభానికి కౌంట్ డౌన్ మొదలు కాగా.. సీఎస్కే క్యాంపులో ఆందోళన నెలకొంది. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరుగుతున్న ప్రాక్టీస్ సెషన్‌లో ఎంఎస్ ధోనీ కుంటుతూ నడుస్తున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. 44 ఏళ్ల వయస్సులోనూ జట్టుకు వెన్నుముకగా నిలుస్తున్న ఎంఎస్ ధోనీ గాయం సీఎస్కే వ్యూహాలను దెబ్బతీసేలా ఉంది. వైరల్ వీడియోలో ఏం ఉందంటే? ట్రైనింగ్ సెషన్ ముగించుకుని తన కిట్ బ్యాగ్ పట్టుకుని ఎంఎస్ ధోనీ స్టేడియం బయటకు వస్తున్న సమయంలో ఆయన నడకలో కొంచెం తేడా కనిపించింది. అడుగులు వేయడానికి ఎంఎస్ ధోనీ ఇబ్బంది పడుతున్నట్లు వీడియోలో స్పష్టంగా తెలుస్తోంది. సాధారణంగా చురుగ్గా ఉండే ఎంఎస్ ధోనీ ఇలా కుంటుతూ కనిపించడం ఫ్యాన్స్‌ను ఆందోళనకు గురిచేస్తోంది. గత



కొన్ని సీజన్ల నుంచి ఎంఎస్ ధోనీ తన ఫిట్‌నెస్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. అందుకే ధోనీ బ్యాటింగ్ ఆర్డర్‌లో కూడా చివర్లో ఫినిషర్‌గా వస్తున్నాడు. మరిన్ని కనుగొనండి వాతావరణ యాప్ సబ్‌స్క్రిప్షన్ గిజ్బాట్ సమీక్షలు వీడియో వార్తలు జాతీయ వార్తలు విద్య కోర్సులు ం సీఎస్కేకు పెరుగుతున్న గాయాల బెడద కేవలం ఎంఎస్ ధోనీ మాత్రమే కాదు.. సీఎస్కే జట్టులో గాయపడిన ఆటగాళ్ల జాబితా పెరుగుతోంది. నాథన్ ఎల్లిస్ తొడ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. డెత్ ఓవర్లలో ఎల్లిస్ లేకపోవడం జట్టు బౌలింగ్‌పై ప్రభావం చూపనుంది. మాథ్యూ షార్ట్ బొటనవేలు ఫ్రాక్చర్ కారణంగా ఆరంభ మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. ధోనీకి ప్రత్యామ్నాయంగా సంజూ శాంసన్! ధోనీకి గాయమైనా.. ఈ సారి సీఎస్కే యాజమాన్యం దగ్గర ఓ బలమైన ప్రత్యామ్నాయం ఉంది. అతడే సంజూ శాంసన్. ఈ సీజన్లో సంజూ శాంసన్ జట్టులోకి రావడంతో వికెట్ కీపింగ్ బాధ్యతలు పంచుకోవడానికి వీలవుతుంది. ఎంఎస్ ధోనీ ఫిట్‌నెస్‌ను బట్టి కేవలం ఇంపాక్ట్ ప్లేయర్‌గా వాడుకోవాలా లేదా విశ్రాంతినివ్వాలా అనే విషయంలో జట్టు యాజమాన్యానికి ఇప్పుడు కొంత వెసులుబాటు దొరికింది. జట్టులో మెరుపు దాడి చేసే ఉర్విల్ పటేల్ కూడా అందుబాటులో ఉన్నాడు.

# పాకిస్తాన్ క్రికెట్ కు ఓ దండం..మెయిన్ విలన్ ఆయనే: కిర్‌స్టెన్


పాకిస్తాన్ క్రికెట్ జట్టు వివాదాల సుడిగుండంలో చిక్కుకుంది. టీ20 వరల్డ్ కప్ లో విఫలం కావడం, అనంతరం బంగ్లాదేశ్ తో ఆడిన సిరీస్ ను 2-1 తేడాతో ఓడిపోవడం మరిన్ని కష్టాల్లోకి నెట్టింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు వ్యవహార శైలి పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఒక వెలుగు వెలిగిన ఈ జట్టు క్రమంగా అథఃపాతాళానికి పడిపోతోండటం అటు క్రికెట్ అభిమానులను సైతం నివ్వెరపరుస్తోంది. ఇప్పట్లో కోలుకులేని విధంగా తయారవుతుంది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డుపై తాజాగా మాజీ హెడ్ కోచ్ గ్యారీ కిర్‌స్టన్ ఘాటు విమర్శలు చేశారు. జట్టు సాధారణ కార్యకలాపాల్లో కూడా బోర్డు విపరీతంగా జోక్యం చేసుకుంటుందని వ్యాఖ్యానించారు. జట్టుపై పెత్తనం సాధించడంలో భాగంగా బోర్డులో అంతర్గత కలహాలు తీవ్రంగా ఉన్నాయని విమర్శించారు. మొహసిన్ నఖ్వీ నేతృత్వంలోని ఈ గందరగోళ వ్యవస్థలో ఏ కోచ్ అయినా విజయం సాధించడం అసాధ్యమని తేల్చి చెప్పారు. మరిన్ని కనుగొనండి క్రీడా వార్తలు ఆరోగ్య బీమా పాలసీలు వాతావరణ యాప్ సబ్‌స్క్రిప్షన్ విద్య కోర్సులు క్రికెట్ మ్యాచ్ టిక్కెట్లు సనత్ జయసూర్య తర్వాత శ్రీలంక హెడ్ కోచ్‌గా కిర్‌స్టన్ బాధ్యతలను తీసుకున్నారు. ఈ సందర్భంగా టాక్ స్పోర్ట్స్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. అనేక విషయాలను ప్రస్తావించారు. 2024లో పాకిస్తాన్ హెడ్ కోచ్ గా కిర్ స్టన్ అపాయింట్ అయిన విషయాన్ని గుర్తు చేసుకున్నారాయన. ఆరు నెలల్లోనే రాజీనామా చేశారు. అతని సారథ్యంలో పాకిస్తాన్ జట్టు ఒక్క వన్డే కూడా ఆడకుండా తాను ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చిందో వివరించారు. జట్టు కార్యకలాపాల్లో బోర్డు నిరంతర జోక్యం, కనీస గౌరవం ఇవ్వకపోవడం వంటి పరిణామాలు అక్కడి వర్క్ కల్చర్ ను విషపూరితంగా మార్చివేసిందని కిర్ సెన్ అన్నారు. ఎటువంటి ప్లేయర్ అయినా ఆ జట్టు హెడ్ కోచ్ గా రాణించడం అసాధ్యమని తేల్చి చెప్పారు. "ఇతర విషయాల కన్నా తనను ఎక్కువగా ఆశ్చర్యపరిచిన అంశం బోర్డు జోక్యం. ఈ స్థాయిలో జోక్యాన్ని నేను ఇంతకు ముందెన్నడూ చూడలేదు. ఇది నన్ను ఆశ్చర్యపరిచింది.." అని కిర్‌స్టన్ అన్నారు.కోచింగ్ స్టాఫ్ ను బలిపశువులను చేసేదని కిర్‌స్టన్ వివరించారు. జట్టు ఓటమిపాలైనప్పుడు ప్లేయర్లు, హెడ్ కోచ్, ఇతర సపోర్టింగ్ స్టాఫ్ కు అండగా ఉండటానికి బదులు ఆంక్షలు విధించేదని తప్పుపట్టారు. "బోర్డు నుంచి నిరంతరం ఇబ్బందులు ఉన్నప్పుడు, కోచ్ వచ్చి ఆటగాళ్లతో కలిసి పనిచేయడం కష్టం. ఇది కష్టమైనది, చెత్త ప్రదర్శనలకు శిక్షాత్మక చర్యలు ఉండేవి" అని ఆయన తెలిపారు. 2024 టీ20 ప్రపంచ కప్ నుండి పాకిస్తాన్ నిష్క్రమించిన తర్వాత అధికార పోరాటాలే కిర్‌స్టన్ రాజీనామాకు కారణం. జట్టు ఫిట్‌నెస్, మానసిక విధానాన్ని మెరుగుపరచడానికి ప్రయత్నించినప్పటికీ, ఆయన అధికారాలకు కోత పెట్టింది బోర్డు. ఎంపిక కమిటీపై ప్రధాన కోచ్ ఓటు హక్కులను పీసీబీ తొలగించింది. ఆ తర్వాత ఆస్ట్రేలియా పర్యటన సమయంలో కిర్‌స్టన్‌కు తెలియకుండా జట్టును ఎంపిక చేయడం, మహ్మద్ రిజ్వాన్‌ను కెప్టెన్‌గా నియమించడం అప్పట్లో చర్చనీయాంశమైంది.

# ఐర్లాండ్ పర్యటనకు టీమిండియా.. షెడ్యూల్ రిలీజ్




స్పోర్ట్స్ డెస్క్: టీమిండియా జట్టుకు సంబంధించి ఓ క్రేజీ న్యూస్ బయటకు వచ్చింది. ఈ ఏడాది జూన్‌లో ఐర్లాండ్ పర్యటనకు భారత జట్టు వెళ్లనుంది. ఈ టూర్ లో భాగంగా ఆతిథ్య జట్టుతో రెండు టీ20 మ్యాచ్ ల సిరీస్ లో టీమిండియా తలపడనుంది. తాజాగా ఈ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను బీసీసీఐ శనివారం అధికారికంగా విడుదల చేసింది. ఈ రెండు మ్యాచ్‌లు జూన్ 26,28వ తేదిల్లో బెల్‌ఫాస్ట్ వేదికగా జరగనున్నాయి. ఈ రెండు మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభం కానున్నాయి.టీ20 ప్రపంచకప్ 2026 ఛాంపియన్స్‌గా నిలిచిన తర్వాత భారత్‌కు ఇదే తొలి టీ20 సిరీస్ కావడం గమనార్హం. వాస్తవానికి ఈ సిరీస్ టీమిండియా 'ఫ్యూచర్ టూర్ ప్రోగ్రామ్'లో లేదు. ఐపీఎల్-2026 సీజన్ ముగిసిన తర్వాత టీమిండియా స్వదేశంలో అఫ్గానిస్థాన్ తో ఒక టెస్టు, మూడు వన్డేలు ఆడనుంది. జూన్ 6-20 మధ్య టీమిండియా- ఆఫ్గనిస్థాన్ మధ్య సిరీస్ జరుగుతుంది. ఆ తర్వాత ఐర్లాండ్ వెళ్లనుంది. అక్కడ రెండు టీ20 మ్యాచుల అనంతరం జూలైలో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లేలా ముందుగా షెడ్యూల్ ఖరారైంది. గత ఎనిమిదేళ్లలో (2018, 2022, 2023) భారత్ మూడుసార్లు ఐర్లాండ్‌లో పర్యటించింది. అయితే దాదాపు 19 ఏళ్ల తర్వాత బెల్‌ఫాస్ట్ మైదానంలో భారత్ తిరిగి ఆడనుంది. ఈ గ్రౌండ్‌లో 2007లో చివరి సారిగా భారత్, ఐర్లాండ్‌తో తలపడింది.

# మహిళల టీ20లో చరిత్ర సృష్టించిన రువాండా క్రికెటర్




స్పోర్ట్స్ డెస్క్: అంతర్జాతీయ మహిళల టీ20 క్రికెట్‌లో రువాండా క్రికెటర్ ఫ్యానీ ఉటగుషిమానిండే సరికొత్త రికార్డు సృష్టించింది. నైజీరియా ఇన్విటేషనల్ మహిళల అంతర్జాతీయ టీ20 టోర్నీలో భాగంగా రువాండా, ఘనా మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ఫ్యానీ (65 బంతుల్లో 111) అద్భుతమైన సెంచరీ చేసింది. దీంతో అంతర్జాతీయ టీ20ల్లో అతిపిన్న వయసులో సెంచరీ చేసిన క్రికెటర్‌గా రికార్డ్ నెలకొల్పింది. 15 ఏళ్ల 223 రోజుల వయసులో ఈ రికార్డును తన పేరిట లిఖించుకుంది. అలానే మహిళల అంతర్జాతీయ టీ20 చరిత్రలో అరంగేట్రంలోనే సెంచరీ చేసిన తొలి క్రీడాకారిణిగా మరో రికార్డును కూడా ఫ్యానీ సొంతం చేసుకుంది.అతి పిన్న వయసులో సెంచరీ చేసిన రికార్డు గతంలో ఉగాండాకు చెందిన ప్రోస్కోవియా అలకో(ఖతీనీబఇనీలతిజీ ంశ్రీజీనీనీ) పేరిట ఉంది. అలకో 2019లో మాలీపై 116 పరుగులు చేసింది. అప్పుడు ఆమె వయసు 16 ఏళ్ల 233 రోజులు. తాజాగా ఆ రికార్డును ఫ్యానీ బ్రేక్ చేసింది. ఇక 2005లో టౌంటన్‌లో ఇంగ్లండ్‌పై ఆసీస్ మాజీ క్రికెటర్ కారెన్ రోల్టన్ నెలకొల్పిన ఓ రికార్డునూ ఫ్యానీ అధిగమించింది. అరంగేట్ర మ్యాచ్‌లో కారెన్ 96 పరుగులతో అజేయంగా నిలిచింది. ఇప్పుడు సెంచరీతో ఫ్యానీ ఆ రికార్డును బద్దలు కొట్టింది. అలానే మహిళల అంతర్జాతీయ టీ20 అరంగేట్రం మ్యాచ్‌లోనే అత్యధిక స్కోరు నమోదు చేసిన బ్యాటర్‌గానూ ఫ్యానీ నిలిచింది.టీ20ఐ అరంగేట్రంలో నలుగురు పురుష క్రికెటర్లు శతకాలు సాధించినప్పటికీ, వారిలో ఎవరూ పూర్తి సభ్య దేశాలకు చెందినవారు లేరు. అలానే పురుషుల క్రికెట్‌లో అంతర్జాతీయ టీ20 సెంచరీ రికార్డు అత్యంత పిన్న వయస్కుడైన ఫ్రాన్స్‌కు చెందిన గుస్తావ్(18 ఏళ్ల 280 రోజులు) పేరిట ఉంది. అతడు స్విట్జర్లాండ్‌పై శతకం చేసి రికార్డు సృష్టించాడు. తాజాగా గుస్తావ్ రికార్డును కూడా ఫ్యానీ బ్రేక్ చేసి.. అంతర్జాతీయంగా తక్కువ వయసులోనే శతకం చేసిన క్రికెటర్‌గా అవతరించింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన రువాండా నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 210 పరుగులు చేసింది. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో ఘనా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి. కేవలం 88 పరుగులకే పరిమితమైంది. తన అద్భుతమైన సెంచరీతో రువాండా విజయంలో కీలక పాత్ర పోషించిన ఫ్యానీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచింది.

# లాథమ్ అదిరెన్..!

ఆక్లాండ్: తొలుత కట్టుదిట్టమైన బౌలింగ్‌తో సఫారీలను స్వల్ప స్కోరుకే పరిమితం చేసి, అనంతరం సులువుగా లక్ష్యాన్ని ఛేదించిన న్యూజిలాండ్ మూడో టీ20లో 8 వికెట్లతో గెలుపొందింది. తద్వారా ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యం సాధించింది. మ్యాచ్‌లోకొస్తే.. మొదట దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 9 వికెట్లకు 136 పరుగులు చేసింది. టెయిలెండర్ మొకెనా (26 నాటౌట్) టాప్ స్కోరర్. కివీస్ బౌలర్లలో శాంట్నర్, సియర్స్, జేమిసన్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఇక తీసింది ఒక్క వికెట్టే అయినా సూపర్ ప్రదర్శనతో



బ్యాటర్లను కట్టడి చేసిన ఫెర్గూసన్ (4-0-9-1)కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఛేదనలో ఓపెనర్ టామ్ లాథమ్ (63 నాటౌట్) అజేయ అర్ధ సెంచరీతో అదరగొట్టడంతో కివీస్ 16.2 ఓవర్లలో 137/2 స్కోరు చేసి అలవోకగా గెలిచింది. మరో ఓపెనర్ కాన్వే (39) కీలక ఇన్నింగ్స్ ఆడాడు.








# దురంధర్ -2 కు మంచి రెస్పాన్స్





దేశభక్తి అంశాలతో కూడిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ఓ ట్రెండ్ సెట్ చేసింది. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ మూవీ సీక్వెల్ 'ధురంధర్ 2' కూడా బాక్సాఫీసు వద్ద దూసుకెళుతోంది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నటుడు రాకేశ్ బేడీ ఈ విజయంపై హర్షం వ్యక్తంచేశారు. ఈ రెండు సినిమాల్లో కీలకమైన జమీల్ జమాల్ పాత్ర పోషించిన ఆయన.. తన పెర్ఫామెన్స్‌పై హీరో రణ్‌వీర్ సింగ్ ఇచ్చిన ప్రశంసను గుర్తుచేసుకున్నారు. ఈ చిత్ర బృందమంతా సెట్స్‌లో కలివిడిగా ఉండేది. నా పాత్ర షూటింగ్ పూర్తయిన రోజు.. రణ్‌వీర్ మైక్ తీసుకొని 'ఒకవేళ ఈ మూవీ రూ.1000 కోట్లు వసూలుచేస్తే.. అందులో రూ.500 కోట్లు రాకేశ్ వల్లే వస్తాయి' అని చెప్పారు. ఓ నటుడిగా ఇంతకుమించి ఏం కావాలి?' అని పేర్కొన్నారు. సీనియర్ పొలిటీషియన్‌గా నయవంచక పాత్రలో రాకేశ్ బేడీ అదరగొట్టారు. ముఖ్యంగా 'ధురంధర్ 2'లో ఈ పాత్ర ఇచ్చే ట్విస్ట్ ప్రేక్షకులకు ఓ ట్రీట్. బాలీవుడ్‌లో 47 ఏళ్ల ప్రస్థానం రాకేశ్ బేడీది. 'ధురంధర్' డైరెక్టర్ ఆదిత్యధర్ గతంలో తెరకెక్కించిన మరో హిట్ మూవీ 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్'లోనూ నటించారు. సినీప్రియుల ఆసక్తిని దృష్టిలోపెట్టుకొని 'ధురంధర్ 2'ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసిన సంగతి తెలిసిందే. తొలిరోజే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా రూ.172 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. నెట్ పరంగా రూ.145 కోట్లు అని పేర్కొన్నాయి. ఇందులో దాదాపు రూ.100 కోట్లు హిందీలోనే రావడం గమనార్హం. పెయిడ్ ప్రివ్యూల ద్వారా రూ.40? కోట్లు వచ్చాయని తెలిసింది. నెట్ కలెక్షన్లలో ఫస్ట్‌డే అత్యధిక వసూలు చేసిన బాలీవుడ్ మూవీగా 'ధురంధర్ 2' రికార్డులు నెలకొల్పింది.

# మణిరత్నం..రహమాన్ కాంబో

## సాయిపల్లవి, విజయ్ సేతుపతి మూవీ



దిగ్గజ దర్శకుడు మణిరత్నం తన ఆస్థాన సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్‌తో మరోసారి చేతులు కలుపబోతున్నాడు. 1992లో 'రోజా' సినిమాతో మొదలైన వీరిద్దరి అద్భుత ప్రయాణం, ఇప్పుడు 19వ సారి ఈ కొత్త సినిమాతో కొనసాగబోతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి హీరోగా నటించబోతుండగా.. 'నేచురల్ స్టార్' సాయి పల్లవి మణిరత్నం సినిమాలో హీరోయిన్‌గా నటించబోతుంది. గత కొద్ది రోజులుగా ఈ సినిమాకు యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ పనిచేస్తారనే ప్రచారం జరిగినప్పటికీ, వాటన్నింటికీ చెక్ పెడుతూ మద్రాస్ టాకీస్ సంస్థ రెహమాన్ పేరును అధికారికంగా ప్రకటించింది. ఒక ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం కోసం రెహమాన్ ఇప్పటికే ఒక పాటను కూడా సిద్ధం చేసినట్లు సమాచారం. మద్రాస్ టాకీస్ మరియు లైకా ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ ఏడాది జూలై నాటికి ప్రారంభం కానుంది.



# ఉస్తాద్ భగ్ సింగ్ హిట్ టాక్

## దర్శకుడు హరీష్ శంకర్ ఆనందం




ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా బాగుందన్న అభిప్రాయం రావడం ఎంతో ఆనందాన్నిచ్చిందని దర్శకుడు హరీష్‌శంకర్ అన్నారు. ఆయన దర్శకత్వంలో... పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్'. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, రవిశంకర్.వై సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రం ఉగాది సందర్భంగా గురువారం విడుదలైంది. ఈ సందర్భంగా చిత్రబృందం విలేకర్ల సమావేశం నిర్వహించింది. దర్శకుడు మాట్లాడుతూ 'పవన్‌కల్యాణ్ అభిమానులు ఫోన్ చేసి 'అన్నా సినిమా చాలా బాగుంది' అంటున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులకూ నచ్చేలా సినిమాని మలిచాం. తొలి రోజు నుంచీ ఓ కమర్షియల్ సినిమా తీస్తున్నానని, ఒకప్పటిలా హుషారైన పవన్‌కల్యాణ్ ఇందులో కనిపిస్తారని చెబుతూ వచ్చా. సినిమా చూసినవాళ్లు ఈ సినిమాలో ఇన్ని అంశాలు ఉన్నాయని మాకు తెలియదంటూ ఆశ్చర్యపోతున్నారు. ఇందులోని ప్రతి పాత్ర బాగా పండింది. అందరికృషితోనే ఇంత మంచి సినిమా చేయగలిగాం అన్నారు. నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ థియేటర్ల దగ్గర పండగ వాతావరణం కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అమెరికా అనే తేడా లేకుండా అన్ని చోట్లా ప్రేక్షకులు సినిమాని ఆస్వాదిస్తున్నారు. మేం ఊహించిన దానికంటే మంచి స్పందన వచ్చింది. పవన్ కల్యాణ్ వన్ మేన్ షో ఇది. హరీశ్‌శంకర్ ఎంతో బాధ్యతగా 'గబ్బర్‌సింగ్' సినిమాని మించేలా తెరకెక్కించారు. కచ్చితంగా భారీ వసూళ్లు సాధిస్తుందీ చిత్రం' అన్నారు. నిర్మాత రవిశంకర్.వై మాట్లాడుతూ 'పెద్ద హీరో నుంచి వాణిజ్య ప్రధానమైన సినిమా వచ్చి చాలా కాలమైంది. ఇందులో కుటుంబ ప్రేక్షకులు మెచ్చే అంశాలూ ఉన్నాయి. మాకు ఎప్పటికీ గుర్తుండిపోయే ఈ సినిమా విజయంపై మేం సంతోషంగా ఉన్నాం' అన్నారు. ఈ కార్యక్రమంలో కళా దర్శకుడు ఆనంద్‌సాయి, గీత రచయిత చంద్రబోస్ పాల్గొన్నారు.

# సర్కే చునార్ తేరి సర్కే' పాట వివాదం

## నోరా ఫతేహిపై ముస్లిం సంస్థ ఫత్వా జారీ

కన్నడ చిత్రం 'కేడీ: ద డెవిల్' లోని 'సర్కే చునార్ తేరి సర్కే' పాట తీవ్ర వివాదాలకు దారితీసిన సంగతి తెలిసిందే. అయితే ఈ పాటలో నటించిన బాలీవుడ్ నటి నోరా ఫతేహీపై అలీగఢ్‌కు చెందిన ముస్లిం పర్సనల్ దారుల్ ఇఫ్తా అనే మతపరమైన సంస్థ ఫత్వా జారీ చేసింది. ఈ పాటలోని సాహిత్యం ఇస్లామిక్ బోధనలకు విరుద్ధంగా ఉందని సదరు సంస్థ పేర్కొంది. ఇటువంటి ప్రదర్శనలు సమాజంలో తప్పుడు సందేశాన్ని పంపుతాయని, ముఖ్యంగా ముస్లిం యువతను తప్పుదోవ పట్టిస్తాయని వారు తమ ఫత్వాలో పేర్కొన్నారు. మరోవైపు ఈ పాటకు దేశవ్యాప్తంగా వస్తున్న నిరసనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ పాటపై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో ఈ విషయాన్ని ధృవీకరించారు. మరోవైపు ఈ వివాదంపై నోరా ఫతేహీ స్పందిస్తూ.. ఈ పాట హిందీ వెర్షన్‌లో తనకేమీ సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు. మూడేళ్ల క్రితం సంజయ్ దత్ వంటి దిగ్గజ నటుడితో కలిసి నటించే అవకాశం రావడం, అలాగే ఇది 'నాయక్ నహీ ఖల్ నాయక్ హూ మై' వంటి ఐకానిక్ సాంగ్ రీమేక్ అని భావించి తాను అంగీకరించానని తెలిపారు.






# రాజాసాబ్ కు అలా.. ఉస్తాద్ ఇలా.. మైత్రీ క్లారిటీ..

టాలీవుడ్ బడా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. అటు ఎప్పటికప్పుడు కొత్త కొత్త చిత్రాలతో థియేటర్స్ లో సందడి చేస్తున్న ఆ సంస్థ.. అటు డిస్ట్రిబ్యూషన్ ఫీల్డ్ లో దూసుకుపోతోంది. అయితే రీసెంట్ గా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ నిర్మించి.. థియేటర్స్ లోకి ఇటీవల తీసుకొచ్చింది. ఆ సినిమాను నైజాంలో రెగ్యులర్ రేట్లకే రిలీజ్ చేయడం విశేషం. ముఖ్యంగా విడుదలకు కొన్ని రోజుల ముందే ఆ విషయాన్ని ప్రకటించారు. చివరి నిమిషం వరకు లేట్ చేయకుండా డిసెషన్ తీసుకోవడం.. సినిమాకి హెల్ప్ అయిందని చెప్పాలి. రేట్స్ రీజనబుల్ ఉండడం వల్ల ఫుట్ ఫాల్స్ పెరిగే అవకాశం ఉంది. దీంతో ఇప్పుడు ఆడియన్స్ లో కొన్ని రోజులుగా ఓ ప్రశ్న మెదులుతోంది అదే రాజా సాబ్ మూవీ ఇష్యూ. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఆ సినిమాను మైత్రీ సంస్థ నైజాంలో గ్రాండ్ గా రిలీజ్ చేసింది. కానీ చివరి నిమిషం వరకు రేట్స్ విషయంలో డిలే చేసింది. దాని వల్ల కొన్ని చోట్ల మాత్రమే ప్రీమియర్స్ వేయగలిగింది. దీంతో ఇప్పుడు ఉస్తాద్ విషయంలో జాగ్రత్త పడ్డ మైత్రీ.. అప్పుడు రాజాసాబ్ టైమ్ లో ఎందుకు అలా చేసిందనే డౌట్ అందరిలో ఉంది. ఇప్పుడు ఆ విషయంపై మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ డిస్ట్రిబ్యూషన్ డిపార్ట్మెంట్ కు బాధ్యత వహిస్తున్న శశి.. ఓ సినిమా ఈవెంట్ లో మాట్లాడారు. "అప్పుడు రాజా సాబ్ మూవీ టైమ్ కోర్టులో ఐదు కేసులు పెండింగ్ ఉన్నాయి. ఆ విషయం మాకు తెలియదు. ఆ ఐదు కేసులు వుటవ్ చేయాల్సి వచ్చింది. సినిమా శుక్రవారం రిలీజ్ అంటే.. బుధవారం సాయంత్రం కోర్టు తీర్పు ఇచ్చింది. ఆర్డర్స్ రావడానికి నైట్ అయింది" అని తెలిపారు. కోర్టు ఆర్డర్లు వచ్చిన వరకు రేట్లు కోసం ప్రభుత్వానికి అప్లై చేయలేకపోయాం. అవి వచ్చాక గురువారం మార్నింగ్ అప్లై చేశాం. అందుకే అలా జరిగింది. గవర్నమెంట్ నుంచి లైట్ నైట్ వచ్చాయి ఆర్డర్స్. పెద్ద సినిమాలు చేసినప్పుడు అమౌంట్ పై అన్నీ ఆధారపడి ఉంటాయి. కాబట్టి అప్పుడు వెంటనే నిర్ణయాలు తీసుకోలేకపోయాం" అని శశి చెప్పారు. "ఏదేమైనా మొదటిసారి దెబ్బతినడం ఓకే.. రెండోసారి ఛాన్స్ తీసుకోకూడదు. అందుకే నవీన్ గారు, రవిశంకర్ గారు ఈసారి పకడ్బందీగా ప్లాన్ చేశారు. అయితే ఉస్తాద్ భగత్ సింగ్ మూవీకి కూడా రేట్స్ కు అప్లై చేశాం. కానీ ఇబ్బందులు ఉన్నాయని తెలిసి మళ్లీ ఎఫెక్ట్ అవ్వకుండా ఉండేందుకు డ్రాప్ అయ్యి నిర్ణయం తీసుకున్నాం.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**